Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 16-9-42 ★ No. 156

భారతశాసనసభలో కాంగ్రెసుపై హోంమెంబరు ఆరోపణలు

"అల్లరులకు బాధ్యత కాంగ్రెసుపై లేదని చెప్ప వీలులేదు"

రాజకీయపరిస్థితిని గురించి ప్రకటన

ప్రభుత్వచర్యల సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:—

నేడు భారతశాసనసభలో హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్స్వెలు గారు దేశపరిస్థితిని గురించి ప్రభుత్వతీర్మానము నువపాదిస్తూ "యింతవరకు దమకు చేరిన సమాచారమునుబట్టి యిప్పుడు దేశంలో జరుగుతున్న ప్రమాదాలకు కాంగ్రెసు కేమాత్రం బాధ్యతలేదని వదలివేయలేము" అని చెప్పిరి.

నేడు వుదయమున ఢిల్లీలో జరిగిన భారత లెజిస్లేటివ్ అసెంబ్లీ సభలో ప్రస్తుతేమయిడియాలో యేర్పడిన స్థితిగతులగూర్చి సభ్యులు ఆలోచించవలెనన్న తీర్మానమును యిండియా ప్రభుత్వము హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెలుగారు ప్రవేశపెట్టిరి. ఈ తీర్మానము నుపపాదిస్తు మాక్సువెలుగారీలాగు చెప్పారు.

కోటి రూపాయలు నష్టము

ఇండియా దొరతనము వారికి తెలిసిన విషయములన్నిటినిబట్టి చూస్తే యిప్పుడు దేశములో జరుగుతూవున్న మిక్కిలి ప్రమాదకరములైన అల్లరులకు కాంగ్రెసు వారు బాధ్యులుగారని వారు నిర్ణయించుట కెంత మాత్రమున్ను వీలులేదు. ఈ అల్లరుల వల్ల యిప్పటివరకు కోటి రూపాయల ఖరీదుగల వస్తువులు నష్టమైనాయి. "కాంగ్రెసు నాయకులను అరెస్టుచేసిన వెంటనే దేశమంతటా వక్కసారే యీ అల్లరులు ప్రారంభమైనాయి. గనక వీటికి కాంగ్రెసువారి తీర్మానము కారణము కాదు" అని చాలామంది అంటున్నారు.

ఇవి బుద్ధిపూర్వకముగా నిర్ణయింపబడినవే

ఈ అల్లరులలో జరిగిన కొన్ని పనులను బట్టి ప్రబలమైన దురుద్దేశముతో యివి బాగా ఆలోచించి నిర్ణయించబడినవే గాని తాత్కాలికోద్రేకంవల్ల జరిగినవి కావని స్పష్టంగానే తెలుస్తూవుంది. దేశంలో మిక్కిలి దారుణములైన కార్యాలు జరిగినాయిగాని యిప్పుడు అన్నిచోట్లను మళ్లీ శాంతి క్రమములు యేర్పరచబడెను. మొత్తముమీద దేశమంతటాకూడా శాంతి యేర్పడ్డది. ఆత్మవినాశకమైన యీ వుద్యమం కాస్త పూర్తిగా అడగిపోలేదు. గాని ఇటువైని యెటువంటి అల్లరులు జరిగి నా వాటి నడచివేయుటకు తగినసామర్థ్యము తమకున్నదని దొరతనమువారు నమ్ముటకు సమేతుకములైన ఆధారములున్నాయి.

దొరతనమువారు తొందరపడలేదు

దొరతనమువారు అనవసరముగా తొందరపడ్డారని చాలామంది అంటున్నారు. బొంబాయిలో యీతీర్మానము ఆమోదించబడుటకు పూర్వమే చాలాకాలమునుంచి కాంగ్రెసువారు ప్రచారము చేస్తున్నారు మరి మూడు నాలుగువారాలవరకున్ను వారీ ప్రచారమును కొనసాగించుటకు వారికి దొరతనము వారవకాశమునిచ్చిన యడలవారు యీ అల్లరుల నడచివేయగలిగేలోపున యింకా మిక్కిలి అధికమైన నిర్మూలనము జరిగివుండునంటు కేమీ సందేహంలేదు. ఇప్పటికే చాలా అధికమైన నిర్మూలనం జరిగింది. కాంగ్రెసు నాయకులను వెంటనే అరెస్టుచేయకపోయిన యడల దేశంలో ప్రజల కందరికీగూడ అతిభయంకరమైన మహోపద్రవము జరిగివుండేది.

దేశరక్షణమే ముఖ్యకర్తవ్యము

"ఈసమయంలో కడివిధానము సరియైన పద్ధతికాదు. దేశంలో శాంతి యేర్పడే నిమిత్తం అరెస్టుచేయబడినవారి నందరిని వెంటనే వదలివేయవలెను. ప్రజలందరున్ను మనఃపూర్వకంగా యుద్ధంలో సహాయము చేయుటకు తగిన యేర్పాటు చేయవలెను" అని కొందరంటున్నారు. ఈ ధోరణిలోనే యీ సభలో చాలామంది సవరణలను కూడా వుపపాదించారు. దేశరక్షణకు ప్రబలమైన భంగమును కలిగించినవారిని వదలివేయవలెనట. యుద్ధకార్యములను కొనసాగించుటకు తగినసర్పాటులను వారేచేయవలెనట. జపానువారప్పుడే మనదేశద్వారములమీద నున్నారు. జర్మనీవారు వాటి సమీపంలో వున్నారు. గనుక జరిగిన నష్టమును మిక్కిలి త్వరగా సరిచేయుటయున్ను, యీ రెండు దేశాలవారితోను పోరాడుటకు దేశములో తగిన యేర్పాటులను చేయుట యున్ను దొరతనము వారికిప్పుడు ముఖ్యతమములైన కర్తవ్యములు. దీనినిగురించి గతనెల 8 వ తేదీని యిండియా దొరతనము వారొకప్రకటనను చేశారు. దానిలో అన్ని విషయములు పూర్తిగా వున్నాయిగనుక, నేనిప్పుడు కొత్తగా చెప్పవలసిన వేవీలేవు.

కాంగ్రెసువారు శత్రువులకు సహాయం చేసినట్లే అయింది

నే నిప్పుడీసభలో అల్లరుల వివరములను దేశమునకు శత్రువులవల్ల కలుగనున్న మహోపద్రవమును విధిలేక స్పష్టముగా చెప్పవలసి వచ్చింది. భారతదేశ గౌరవఖ్యాతులను నిలుపబెట్టవలెనని ముఖ్యముగా కోరుతున్న వారికిన్ని వుచితజ్ఞత కలవారికిన్ని యీ విషయములు సంతృప్తిని కలిగింపజాలవు. ఈ అల్లరులలో ప్రజలకు ముఖ్యంగా కావలసిన వస్తువులు అపారంగా నష్టమైనాయి. చాలామంది భారతీయులు చనిపోయారు. శత్రువులతో పోరాడుటకు సంసిద్ధులు కావలసిన వర్గములవారు దేశంలో బయలుదేరిన యీవిప్లవము నడచివేయునిమిత్తము పనిచేయవలసివచ్చింది.

భారతసైనికుల ప్రశంస

ఇప్పుడు విదేశాలలో పోరాడుతున్న భారతయోధులను అన్ని దేశాలవారున్ను అత్యధికముగా ప్రశంసిస్తున్నారు. ఇటువంటి ప్రశంస భారతసైనికుల కిదివరకెన్నడున్ను లభించియుండలేదు. మిత్రమండలికి మిక్కిలి త్వరలోనే విజయము కలుగుతుంది భారతీయుల పరమాశయములన్నియున్ను సఫలమవుతాయి. ఇటువంటి సమయములో దేశములో ఒక రాజకీయపక్షమువారు తమ మరతులకు దొరతనమువా రంగీకరించేలాగు చేయుటకు సర్వనిర్మూలక పద్ధతి నవలంబించుటకుకూడా సిద్ధపడ్డారు. దీనివల్ల తామ శత్రువులకు సహాయముచేసినట్లవుతుందని తెలిసివుండిన్నీ వారీలాగుచేశారు. ఇందుకు వుచితజ్ఞుల కందరికిన్ని అత్యధికమైన సంతాపము కలుగకమానదు.

ప్రజలలో వుద్రేకము వ్యాపించుటవల్ల కలిగే మహాపద్రవము

"సామాన్య ప్రజలకు అతిసులభముగానే అధికమైన వుద్రేకం కలుగుతుంది. గనుక బాధ్యతగల రాజకీయ పార్టీలవారు సామాన్యప్రజలలో అధికమైన వుద్రేకమును కలుగజేయునట్టి ప్రచారము నెంతమాత్రము చెయ్యగూడదు." అని నేనీసభలో పెనుకనే హెచ్చరిక నిచ్చివున్నాను. ఇటువంటి అల్లరులు జరుగకుండుట కిదివరకు ముందుగానే దొరతనంవారు తగిన యేర్పాటులను చేసివున్నారు. ప్రజల్లో యేర్పాటులనుసరించారుగాని ఆ యేర్పాటులు సరియైనవేయని యిపుడు జరిగిన అల్లరులవల్ల స్పష్టమయింది.

తుంటరులరాజ్యం

ఇండియాలో యిటువంటి ప్రచారమును చెయ్యడంవల్ల వెంటనే దేశంలో సామాన్య ప్రజలు ముఖ్యంగా తుంటరులు చెలరేగి మిక్కిలి గొప్ప నష్టమును కలుగజేస్తారు. వారెల్ల పుడున్ను యిటువంటి అవకాశముల కొరకు నిరీక్షిస్తూనే వుంటారు. దేశములో తమ రాజ్యమును యేర్పరచవలెనని వారు కోరుతూ వుంటారు. దేశంలో తుంటరుల రాజ్యం యేర్పడితే ప్రజల ప్రాణ మాన విత్తములను వారు సర్వవిధములా భంగపరచి తీరుతారు.

పౌరుల ప్రధానకర్తవ్యము

ఈ విషయ మిప్పటి అల్లరులవల్ల అందరికిన్ని బాగాస్పష్టమయింది. గనక యీసభకు వచ్చినవారుమాత్రమే గాక దేశీయులందరున్నుకూడా దొరతనమువారికోసము కాకుండా తమదేశమునకు కలుగనున్న మహోపద్రవమునుంచి దేశమును కాపాడుకొనుటకొరకే యిటుపైని దేశంలో యిటువంటి దౌర్జన్యములున్ను అల్లరులున్ను జరుగకుండుటకు తమ సర్వశక్తులను వినియోగిస్తారనిన్నీ యిటువంటి త్యాగమును చేయుటకున్ను వెనుదీయ రనిన్నీ నే ను నమ్ముతున్నాను. వీటిని నిరసించినంతమాత్రమున చాలదు. ఇవి జరగకుండావుండేలాగు చేయవలెను. ఇది ప్రతి పౌరునకున్ను ముఖ్యమైన కర్తవ్యము.

సహకార మొనర్చినవారి ప్రశంస

దేశంలో ముస్లిములలోను నిమ్నజాతులలోను ఒక్కరైనా కూడా యీ అల్లరులను చేసినవారితో చేరలేదు. ఈ అల్లరులలో పోలీసుశాఖవారే చాలా ప్రమాదములకు గురియైనారు. తుంటరులు తమ దురాగ్రహమునంతను పోలీసుశాఖవారినిమీదనే చూపించారు. తమవిగ్రహములను నెరపేర్చుటలో పోలీసుశాఖవారున్ను యితర వుద్యోగులున్ను చాలామంది తమ ప్రాణములనుకూడా కోల్పోయినారు. వీరుచేసిన సేవను దొరతనమువారెన్నటికిన్ని మరచిపోరు. ప్రభుత్వోద్యోగులందరున్ను మిక్కిలి చిన్నవుద్యోగములలో వున్నవారుసైతమా తమవిధిని సరిగా నెరవేర్చారు.

ఇది ప్రజల వుద్యమముకాదు

ఈ అల్లరులవల్ల కోట్లకొలది ప్రజలకు రాకపోకలు మొదలైనవాటికి చాలా నిరోధములు కలిగాయి. చాలామంది

(4-వ పేజి చూడుడు)

పికెటర్ల అరెస్టు

ఢిల్లీ అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:—

నిన్న ఉదయం అసెంబ్లీ భవనము ఎదుట జరిగిన ప్రదర్శనాలకు సంబంధించునట్టి ఒక అడ్జర్నమెంటు ప్రతిపాదనను యీ వాళ ఉదయము అసెంబ్లీఅధ్యక్షుడు సక్రమము కాదని త్రోసివేసెను.

అసెంబ్లీ భవనముఎదుట అరెస్టుచేయబడిన స్త్రీ పికెటర్లను అవమాన పరుచుటగూర్చి చర్చించుటకు సర్దారు శాంతసింగుగారీ ప్రతిపాదనను తెచ్చిరి. అరెస్టు చేసినవారిని పోలీసులు జెయిలుకు తీసుకొని పోవలెనేగాని వారిపై దౌర్జన్యము జూపరాదని శాంతసింగుగారు చెప్పిరి.

హోంమెంబరు రెజినాల్డుమారు ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ అరెస్టుచేసిన స్త్రీలపై పోలీసు లెంతమాత్రము బలమును ఉపయోగించలేదనియు అట్టి ఫిర్యాదులే యుండినయడల న్యాయస్థానములలో పిర్యాదు చేయుటకు వారికి హక్కుకలదని చెప్పిరి

అధ్యక్షుడు మాట్లాడుతూ అసెంబ్లీసభ్యులు భవనమును ప్రవేశించకుండా నిరోధించుటకు వాలంటీర్లుచేసిన పికెటింగును అందరును గర్హించవలసిందే యనియు, పోలీసులు వాలంటీర్లపై ఎక్కువగా బలమును ప్రయోగించలేదనియు పలికెను.

పోలీసులు అసెంబ్లీద్వారాలవద్ద యీ వుదయం కాపలానుండుటనుగూర్చి శాంతసింగుగారు అధ్యక్షునికి తెలిపి, అట్టి పోలీసు కాపలా అసెంబ్లీసభ్యుల గౌరవమునకు భంగకరమని అభిప్రాయపడిరి. అంతట సభ్యులు ప్రవేశించే మార్గమున ఆటంకము తొలగింపబడెను. (అ. ప్రె)

రష్యాపై జపాను దాడివెడలవచ్చును

స్టాలిన్గ్రాడు పతనము అందుకు సుముహూర్తం

చుంకింగు, సెప్టెంబరు 16:—

తూర్పు రష్యాలోని కోస్తాప్రాంతములనుండి సేనలను తొలగింపవలెనని రష్యాలోని జపాను రాయబారి కొలదికాలము క్రిందట రష్యా ప్రభుత్వమును అడిగెను. తర్వాత జపాను విదేశాంగమంత్రిపదవికి టోగోగారు రాజీనామా యిచ్చిరి. జపానులో తర్వాత ఏర్పడిన కొత్తమంత్రివర్గము రష్యాతో రాయబారములుమాని యుద్ధము ప్రారంభించుననియు, స్టాలిన్గ్రాడు పడిపోగానే తూర్పు రష్యాకు సేనలు పంపుననియు వైనా ప్రముఖు లనుకొనుచున్నారు.

మడగాస్కరులో బ్రిటిషు పురోగమనం

లండను, సెప్టెంబరు 15.—

మడగాస్కరులో బ్రిటిషువారు ముందు రాకుండ ఫ్రెంచివారు వంతెనలన్నిటిని పడగొట్టుటవల్ల వాటిని మరమ్మతు చేసికొనునప్పటికి కొంత ఆలస్యమగుచున్నది. అంతేకాని బ్రిటిషువారి పురోగమన మాగుట లేదు. డియెగోసువరెజునందు అంబాంజావంకకు పోవు బ్రిటిషుపక్షపు సేన బ్యూషు అను స్థలమును చేరుకొన్నది. కొంతమంది ఫ్రెంచి సైనికులు ఖైదీలుగా చిక్కిరి.

అంబాజాదగ్గర దక్షిణాన్రికాదళము పని చేయుచున్నది. వోహిమారు గ్రామము పట్టువడినది.

పసిఫికు కౌన్సిలు

భారతదేశంగూర్చి చర్చ

న్యూజీలాండు ప్రధాని హాలిఫాక్సుప్రభువు అభిప్రాయం

వాషింగ్టను, సెప్టెంబరు 15:—

నేడు జరిగిన పసిఫికుకౌన్సిలు సమావేశంలో ఇండియా, చైనా పరిస్థితులను గురించి చర్చజరిగినది. ఎక్కువగా భారతదేశమును గురించే చర్చించినట్లు సభ్యులు దెల్పిరి. ఇంతవరకు యెప్పుడును యింత దీర్ఘసమావేశం జరగలేదు.

న్యూజీలాండు ప్రధాని

న్యూజీలాండు ప్రతినిధి వాల్టరు నాషుగారు భారతదేశ పరిస్థితి తృప్తికరముగా చక్కబడునటులు జేయవచ్చునను ఆశను వెలిబుచ్చిరి. ఇంకను వారిట్లనిరి. "నాకు తెలిసినంతవరకు బ్రిటను గౌరవంగా ఒక సూచన చేసింది. మీరు మీ ప్రభుత్వాన్ని నిర్మించండి. మేము మా ప్రభుత్వాన్ని విరమింపజేస్తాము. మధ్యకాలంలో మీకు యే ప్రభుత్వమున్ను ఉండదనటంలో అర్థం లేదు. అయితే మిత్రమండలి ఆశయములను రక్షించుకొనుటకు మాత్రము భారతదేశభూమిని మేము ఉపయోగించుకొన గోరుతున్నామని భారతీయులకు తెలియజేసిరి."

హాలిఫాక్సుప్రభువు మాట్లాడుతూ భారతదేశపరిస్థితినిగురించి చర్చించుటవలన కొత్తగా తేలిన ఫలితములు యేమిన్నీ లేవని చెప్పిరి.

జలియన్వాలాబాగ్ నిధి

బొంబాయి, సెప్టెంబర్ 15:—

జలియన్వాలాబాగ్ నిధిడబ్బును వాడుకుండుటకు ఆ నిధి డైరెక్టరులలో నొకరు శ్రీకమలనయన్ బజాజ్ గారికి పంజాబు ప్రభుత్వమునుండి ఒక ఉత్తరువు అందజేయబడెను. ఆలెక్కలను, ఏ. ఐ. సి. సి. ఆఫీసరు లెక్కలను పోలీసులు తనిఖీచేసిరి. (అ. ప్రె.)

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1955 సం॥ 3% ఋణములు

మద్రాసు ప్రభుత్వము రు. 125 లక్షలు-జారీచేయు వెల రు. 97/8% చొప్పున
బొంబాయి ప్రభుత్వము రు. 350 లక్షలు-జారీచేయు వెల రు. 98/8% ,,
పంజాబు ప్రభుత్వము రు. 250 లక్షలు-జారీచేయు వెల రు. 97/–% ,,
మధ్యపరగణాలు,
బీరార్ ప్రభుత్వము రు. 50 లక్షలు-జారీచేయు వెల రు. 97–/% ,,

ప్రతి ఋణమునకును ది 18-9-1942 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 18-9-42 శుక్రవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. ఆదినము నందెప్పుడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగాని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము) నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణమునకుగాని దరఖాస్తులు ఆరాష్ట్రమునందలి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణమొత్తములకు మించివచ్చుచో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

మరా:— ఋణమొత్తమును మించి చందాలు వచ్చుసందర్భమున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదార్లకు వారి క్యాష్ రిఫండ్లను ఇచేవిలువకుగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందావేయబడనందున ఇతరఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొన నవకాశమివ్వబడును. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతోనే ఈ స్పెషల్ అప్లికేషన్ ఫారంను కూడా పూర్తిజేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, అప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము (ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

కార్మికుల సమ్మెలు

—(*)—

వివరముల గూర్చి ప్రభుత్వసభ్యునిప్రకటన

ఆర్డినెన్సుపరిపాలనకు అసమ్మతి

ఢిల్లీ, సెప్టెంబరు 15:—

నేడు ఢిల్లీ అసెంబ్లీసభలో కె. కె. నియోగిగారు అడిగిన ప్రశ్నకు కార్మికశాఖాసభ్యులైన డా॥ అంబేద్కరు గారు యీ క్రింతికీతిగా కొన్ని ముఖ్యమైన విషయములను తెలియజేసిరి.

గత అయిదు వారములలోను కొన్ని ముఖ్యమైన యంత్రాగారములు కొంతకాలము పనులు ఆగిపోయినవి. కాని, ఆ ఫ్యాక్టరీల పేర్లు చెల్లడింప వీలులేదు. ఈ యంత్రాగారములు యుద్ధసంబంధమైన వస్తుసామగ్రిని తయారు చేయుచున్నవి అందువల్ల ఆ కర్మాగారములను గురించిన వివరమును తెలియజేయజాలము. కొన్ని యంత్రాగారములలో కార్మికులు వేతనములను వృద్ధిచేయవలెననియు, గిరాకీబత్తెములను ఇవ్వవలసినదనియు కోరుచు అందునిమిత్తమై సమ్మెచేసిరి. మిగిలిన యంత్రాగారములలో ఆర్థికసంబంధమైన సందర్భకారణములు లేకుండానే సమ్మెలు చేయబడెను.

అహమ్మదాబాదులో సమ్మెలు

అహమ్మదాబాదు నగరంలోనే దీర్ఘకాలం సమ్మెలు చేయబడెను. అచట జరిగిన సమ్మెలకు ఆర్థికసంబంధమైన కారణములు లేవు. అహమ్మదాబాదులో మిల్లులింకను తెరవబడలేదు. బొంబాయిలో ఏ తేదీలోనుకూడా మిల్లులన్నియు ఒక్కసారిగా మూయబడలేదు. స్వల్పకాలమే సమ్మె జరిగెను. ఈ సమ్మెలకుకూడా ఆర్థిక కష్టములు కారణములుకావు కోయంబుత్తూరులో మిల్లులు తిరిగి తెరవబడెను. తిరిగి మూయబడెను. ఆర్థిక కష్టనిష్ఠురములు కొంతవరకు కారణంగా కన్పించుచున్నవి.

ఇతర సమ్మెలు

పైజెప్పిన పెద్ద యంత్రాగారములుగాక, వేయిమందికంటె ఎక్కువమంది కార్మికులు పనిచేసే కర్మాగారములు కొన్నికలవు. అట్టివానిలో 12 మాత్రం సమ్మెచేసెను. కారణం కేవలం ఆర్థిక సంబంధమైనది కాదు.

వేయిమంది మాత్రం పనిచేసే 10 కర్మాగారములలో మాత్రమే సమ్మెలు జరిగినవి బహు స్వల్పకాలమే జరిగెను.

(3-వ పేజి చూడుడు)

ఆహ్వానము

ఇండియాప్రభుత్వపు సరఫరాశాఖయొక్క మద్రాసు

నమూనా ప్రదర్శనశాలను

సందర్శించుటకు దక్షిణ ఇండియాలోని పారిశ్రామిక సంస్థల ప్రతినిధులను, మాన్యుఫాక్చరర్లను, టెక్నికల్ ఎక్స్పర్టులను ఆహ్వానించుచున్నాము.

(1) అందు ప్రదర్శింపబడిన అనేక రకముల స్టోరుల మచ్చులను పరీక్షించుటకు అవకాశ మొసంగబడును.

(2) ప్రదర్శింపబడిన వస్తువులను తయారుచేయవలసిన విషయములు తెలిసికొనవచ్చును.

ప్రదర్శనశాల:—

మద్రాసు, ఎస్ప్లనేడు,

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు

దిగువ అంతస్థునందు యేర్పాటు చేయబడినది. ప్రేక్షకులు ఆఫీసుపని చేయుకాలములో వచ్చి చూసికొనవచ్చును.

ఉద్దేశ్యమున్న మాన్యుఫాక్చరర్లను యీదిగువ సామానులను చూడగోరుచున్నాము:—

1. వర్కుషాపు యంత్రపనిముట్లు అనగా వైసెస్, జాక్ వగైరా.
2. చేతిపనిముట్లు, అనగా ఆకురాళ్లు, డ్రిల్లులు, సుత్తెలు, ఉలులు, పటకారులు, ప్లయర్లు వగైరా.
3. ఎలక్ట్రికల్ అండ్ వైర్లెస్ సామానులు.
4. హార్డువేరు, ఇనపసరకులు, అనగా, మేకులు, వావర్లు, నట్టులు, స్క్రిప్ట్ పిన్స.
5. పింగాణీసరకు— మట్టి, చీనాసామాను.
6. ఎ. ఆర్. పి. యాంటిగాస్ ఎక్విప్‌మెంటు.
7. కలపపనిముట్లు అనగా పనిముట్ల పెట్టెలు, మందుగుండు సామానుపెట్టెలు వగైరాలు.
8. కెమికల్సు:
9. గుర్రపుసామాను, గుర్రపుజీను మొదలయినవి.
10. నూనెలు, పెయింట్లు, వాటికి సంబంధించినవి.
11. ఎ. టి. బల్లు, ఆయిల్ కూకర్ కాంపానెంట్లు
12. చిన్న ఆయుధములు మొదలయినవి.
13 ఆహారపదార్థములు: హైడ్రేటెడ్ కూరగాయలు, నిలవయుండు పండ్లు, ఊరగాయలు వగైరాలు.
14. గడ్డలు: ఉలెన్, నూలు గుడ్డలు అనగా చొక్కాగుడ్డలు, సాక్సు, వర్టులు వగైరాలు.

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1955 సం॥ 3% ఋణములు

మద్రాసు ప్రభుత్వము రు. 125 లక్షలు-జారీచేయు వెల రు. 97/8% చొప్పున
బొంబాయి ప్రభుత్వము రు. 350 లక్షలు-జారీచేయు వెల రు. 98/8% ,,
పంజాబు ప్రభుత్వము రు. 250 లక్షలు-జారీచేయు వెల రు. 97/–% ,,
మధ్యపరగణాలు,
బీరార్ ప్రభుత్వము రు. 50 లక్షలు-జారీచేయు వెల రు. 97–/% ,,

ప్రతి ఋణమునకును ది 18-9-1942 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 18-9-42 శుక్రవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. ఆదినము నందెప్పుడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగాని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము) నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణమునకుగాని దరఖాస్తులు ఆరాష్ట్రమునందలి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణమొత్తములకు మించివచ్చుచో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

మరా:— ఋణమొత్తమును మించి చందాలు వచ్చుసందర్భమున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదార్లకు వారి క్యాష్ రిఫండ్లను ఇచేవిలువకుగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందావేయబడనందున ఇతరఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొన నవకాశమివ్వబడును. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతోనే ఈ స్పెషల్ అప్లికేషన్ ఫారంను కూడా పూర్తిజేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, అప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము (ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

పుస్తకములు

చదవండి – బ్రదిల్ – కొనాను కూ. 4-0-0
మహాపురుషుల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యావతారము ,, 2-0-0
మూడు ఒకేసారికొనువారికి రు. 6-0-0 మాత్రము పోస్టేజి రు. 1-6-0 వేరు.
వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

హెచ్చరిక

ఇందుమూలముగా అందరికి తెలియ చేయునది యేమనగా, నా కొమార్డు కణితి సుబ్బారావుకు కుటుంబ ఆస్తి యేమిన్నీ లేదు. నాకు పొన్నూరు, నిడుబ్రోలు గ్రామములలో వుండుకున్న చర, స్థిర ఆస్తులు మాత్రమున్ను నాస్వార్జితములు. సదరు ఆస్తులందు నా కొమార్డు సుబ్బారావుకు భాగం లేదు. సదరు సుబ్బారావు చేయు ఋణములు నా ఆస్తిమీద పైందుకొనేవరు.

కణితి చిన్నయ్య,
పొన్నూరు-బాపట్లతాలూకా.

కావలెను

ఆర్. యం. పి. ల ఉద్యోగాలకు

యోగ్యతలుగల యల్. యం. పి. ల వద్దనుంచి ది 30-9-42 తేదీవరకు దరఖాస్తులు కావాలి. సంవత్సరమునకు మామూలుగా రూ 500 లు సబ్‌సైడీ యివ్వబడును. దరఖాస్తులు పంపుకొనే అడ్రెసు:-ప్రెసిడెంటు, జిల్లాబోర్డు, విశాఖపట్టణం.

గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు, గుంటూరు

మాచెర్ల బోర్డు యిండస్ట్రియల్ స్కూలుకు వెలకు రు 30-2/1-50 ల జీతంమీద చాపలు అల్లేపని నేర్పటానికి తెలుగు తెలిసివుండి, అర్హతలు వున్నవారు కావాలి. వయస్సు, కులం, అర్హతలు తెలుపుతూ దరఖాస్తులు యోగ్యతాపత్రాలతో సహా నాకు 30-9-1942 లోగా చేరేటట్లు పంపుకోవచ్చును.

స్పెషల్ ఆఫీసరు,
డిస్ట్రిక్టుబోర్డు, గుంటూరు.

టెండరు నోటీసు

కడపజిల్లాబోర్డులో కడప వేల్పుల రోడ్డు 44/5 మైలునుండి 47/8 వ మైలు వరకు (కర్లీఘాటు) రిపేర్ల పనులకుగాను 24-9-42 తేది సాయంత్రము 3 గంటల లోపుగా టెండర్లు దాఖలుచేయవలయును. టెండరుఫారములు ఇంజనీరింగు ఆఫీసులలో ఇవ్వబడును. ఎస్టిమేటుపత్రాలు జిల్లాబోర్డు ఇంజినీయరుగారి ఆఫీసులోకాని, లోకల్ ఫండు అసిస్టెంటు యింజనీయరుగారి ఆఫీసులోగాని లేక లోకల్ ఫండు ఓవర్‌సీయర్ ఆఫీసులోగాని చూడవచ్చును.

జిల్లాబోర్డు ఇంజనీయర్,
(ఇంచార్జి) కడప.

ప్రకటనలు

నార్విచ్ యూనియన్ లైఫ్ యిన్‌స్యూరెన్సు సొసైటీ.

కలకత్తాలో వున్న సొసైటీ ఆఫీసుకు బర్మా పాలిసీహోల్డర్లు యెవరైనా యీడకను లేమ విలాసాలు పంపుకోకుండ వున్నట్లయితే, వాళ్లు వెంటనే దిగువ అడ్రెసుకు వ్రాయవలెనని కోరుతున్నాము.
6, లైన్సరేజి, కలకత్తా.

ఇండియా ప్రభుత్వం

టెక్నికల్ ట్రెయినింగ్ స్కీము

సదరన్ సర్కిలులో వార్ టెక్నికల్ టీచర్ ట్రెయినింగ్ సెంటర్లకు, హాస్టల్ సూపరింటెండెంటులు, ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లయొక్క కంబైండు ఉద్యోగాలకు దరఖాస్తులు కావాలి. దరఖాస్తుదారులు మంచి దేహపుష్టి కల్గివుండాలి. హాస్టల్సుయొక్క మాచేజిమెంటుతో నిర్వహింపగలసమర్థత ఫిజికల్ ట్రెయినింగ్ క్లాసులను జరుపుటకు శిక్షణపొందే వారిశ్రేయస్సు చూచుకొంటూ వారిని అదుపులో వుంచగలగాలి. మిడిల్ స్కూలు యూనిట్లలోను, ఎలిమెంటరీ ట్రెయినింగ్ దళము మొదలగువాటిలోను పనిచేసినవారైతే మంచిది. సీనియర్ గ్రేడుకు రూ 80/- ల మొదలు రూ 125 లు, పరకూ జూనియర్ గ్రేడుకు రూ 50 లు మొదలు రూ 100 ల వరకూ జీతాలు యివ్వబడును. దరఖాస్తులు పూర్తి వివరాలతోను, యోగ్యతాపత్రాల నకళ్లతోను ది 1942 సం॥ సెప్టెంబరు 25-వ తేదీ లోపుగా దిగువ సంతకము చేసినవారికి చేరేలాగు పంపుకోవాలి.

ఎ. విశ్వనాథ్,
సీనియర్ కోచింగ్ యిన్‌స్పెక్టరు,
4, కేస్సార్డిరోడ్, బెంగుళూరు.

ఆర్షరసాయనశాల,
ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద శు॥ సప్తమి 1942 సం॥ సెప్టెంబరు 17 గురువారం

సు॥ స ప 11-22 జ్యేష్ఠ రా 9-4 వర్జ్యం లేదు.

శు॥ అష్టమి సెప్టెంబరు 18 శుక్రవారం

సు॥ అ ప 8-59 మూ రా 7-25 వర్జ్యం సా 5-54 మొ 7-23 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 16 తేది బుధవారము

సాముదాయిక జరిమానాలు

ఇటీవల దేశమునందు జరిగిన అల్లరుల సందర్భమున ప్రజలపై సాముదాయిక జరిమానాల విధించు పద్ధతిని, ఇంతవరకును, మధ్యరాష్ట్ర ప్రభుత్వమును, బీహారుప్రభుత్వమును మాత్రమే అనుసరించెను. వారికంటె తాము వెనుకబడుట ఇష్టములేక గాబోలు మదరాసు ప్రభుత్వమువారుగూడ, ఈ రాష్ట్రమున కొన్ని గ్రామములయందలి ప్రజలపై "ప్రభుత్వపు ఆస్తులకును వైల్వేఆస్తులకును నష్టముకలిగించి"రను ఆరోపణలపై విపరీతమగు సాముదాయిక జరిమానాలను విధించిరి.

ఇట్టి పద్ధతి నవలంబించుటయందు ప్రభుత్వమువారి యుద్దేశమేమియో దురూహ్యముగనున్నది. సేనవలన నేరస్థులను దండించుచుంటిమనిగాని, అట్టి చర్యలిక జరుగకుండ నివారించగల్గితిమనిగానితలంచుట పొరబాటు. ఎవరోకొందరు మాత్రమే ఉద్రేకావేశములచే నట్టి పనులొనర్చియుందురు. అందు ప్రజలయం దత్యధికభాగము పాల్గొనియుండరు. నేరము లొనర్చినవారు ఆస్తిపరులుగగూడ నుండియుండరు. అట్టిస్థితిలో, నేరస్థులను కనుగొని న్యాయస్థానములందు నేరమును రుజువుచేసి, శిక్ష విధించుట యొక్కటే సరియైన పద్ధతి. అటుల గాక సాముదాయికముగ ప్రజలందరపైనను—అందు ముఖ్యముగ ఆస్తిపరులపై—జరిమానా విధించువో, నిరపరాధులగువారే ముఖ్యముగ శిక్షలకు గురియయ్యెదరు. నిజముగ నేరములు నొనర్చినవారి నిది ఏమాత్రమును బాధింపజాలదు. అందుచే వారి నీ జరిమానాలు నిరోధించునని తలంచుటకంటె అవివేకముండదు.

అంతియగాక, ఈ జరిమానాలను విధించుటలో, ప్రభుత్వమువారు మతమునుబట్టి విచక్షణల గావించుట మరింత ఆక్షేపణీయము. గ్రామములందు నేరము లొనర్చినవా రెవరో కనుగొని—నిష్పాక్షికముగ అనుమానింపబడిన వారందరిపైనను జరిమానాలను విధించుటయందు కొంత అర్థముండవచ్చును. కాని అటులగాక, కొందరు వ్యక్తులు మహమ్మదీయమతస్థులైనంతమాత్రమున వారిని వదలివేయుటవలన—అట్టివారు నేరము లొనర్చుటకు మరింత ప్రోత్సాహము గల్గును. అధికారు లిటుల ప్రవేశపెట్టుచున్న పక్షపాతవిచక్షణ, చాల ప్రమాదకరమగు ఫలితములకు కారణమగుచో ఆశ్చర్యముండదు. భారతప్రభుత్వపు హోంమెంబరు నిన్న శాసనసభయందుపన్యసించుచు ముస్లిములును, నిమ్నజాతులవారును మొత్తముమీద, ఈ యల్లరులయందు చేరలేదని ప్రకటించిరి. దాని సంగీకరించినను, అధికారులు ముస్లిములతో బాటు నిమ్నజాతులనుగూడ ఈ జరిమానాలనుండి మినహాయింపవలసియున్నది. హిందువులలోగూడ, హిందూమహాసభా పక్షాభిమానులును, మితవాదులునుగూడ, శాసనోల్లంఘనోద్యమమును ఈ యల్లరులను నిరసించి, వానియందు పాల్గొనరాదని తమఅనుచరులను మొదటనే హెచ్చరించియుండిరి. అయినను, వారిపైగూడ అధికారు లీజరిమానాలను విధించుచున్నారు. ఇది హిందువులయందును, ఇతరసంఘములవారియందును యెట్టి స్థలితములగల్గించునో అధికారు లూహించుకొనుట కష్టముగాదు. అంతియగాక, ప్రజలయం దత్యధిక సంఖ్యాకులు కాంగ్రెసునకు ప్రతికూలముగ నుండిరని మొన్న చర్చిలు ప్రధానియు ఎమరీ మంత్రియు కామన్సుసభలో దీర్ఘమగు ప్రకటనల గావించిరి. ఒక్క మహమ్మదీయులపై దప్ప — ఇతరులందరపైనను సాముదాయిక జరిమానాలను విధించుట కిపుడు ప్రభుత్వమువారు పూనుకొనుటవలన—మహమ్మదీయేతర ప్రజాబాహుళ్య మంతయు కాంగ్రెసునకు బానటయై నిలుచుచున్నటుల — ప్రభుత్వమువారు—పరోక్షముగ నంగీకరించుట కాదా!

న్యాయసిద్ధాంతములను బట్టియేగాక, ఫలితములబట్టి ఆలోచించిననుగూడ, అధికారు లీసాముదాయికశిక్షలపద్ధతిని వదలివేయుట, వివేకము. వీనివలన, ఇదివరకు రాజకీయములపట్ల దుష్టభావముతో నున్న ప్రజలకుగూడ ప్రభుత్వముపై తీవ్రమగు ప్రతికూలభావ మేర్పడును. శత్రువు, ఈ దేశముపై దండయాత్రను సాగించుటకు ద్వారముల వద్ద వేచియున్నాడని అధికారులే అంగీకరించుచున్నారు. అట్టిసమయమున, దోషాదోషవిచారణ లేకుండ ప్రజలందరిని సాముదాయికశిక్షలకు గురిచేసి, వారిలో రోషమును వ్యాపింపజేయుట కంటె అవివేక మగు కార్యము వేరొకటి యుండదు.

మదరాసు ప్రభుత్వఋణము

మదరాసుప్రభుత్వమువా రిపుడు కొత్తగా ప్రకటించిన ఋణము పెట్టుబడిదారులకు చాల అనుకూలముగ నున్నది. రాష్ట్రీయప్రభుత్వములందెద్దియు నిపుడు కొత్త ఋణము పై నూటికి మూడుకంటె యెక్కువవడ్డీ నొసగుటలేదు. మదరాసుప్రభుత్వమువారు తమ కొత్త ఋణమునకు ఆవిధముగనే వడ్డీ నేర్పరుచుటయే గాక, ఋణపత్రముల విక్రయము వెలను తగ్గించి, నూరురూపాయల పత్రమును రు 97-8-0 ల కొసగుటకు నిశ్చయించిరి. ఇటీవల బొంబయి ప్రభుత్వమువారు ఋణము గావించినపుడు తమపత్రములకు రు98-8-0ల కంటె తక్కువ కొసగలేదు. మదరాసుప్రభుత్వముయొక్క ఆర్థిక స్థితి ఇతర రాష్ట్రీయప్రభుత్వముల స్థితికిఏమాత్రమును తీసిపోదు. ఇంతవరకు మదరాసుప్రభుత్వమునకు గల ఋణములును, హామీలున్న మొత్తములును రు 24 కోట్ల కంటె ఎక్కువగాదు. ఈ ఋణమంతయుగూడ లాభకరమగు పనులకును, రైతులకు పెట్టుబడులకును మాత్రమే చేయబడెను. దీని మింజుమలె రు 29 కోట్ల విలువగల, ఇరిగేషను నిర్మాణములు, ఎలెక్ట్రికు పవర్కులు మొదలగు, సాటినా మంచి ఆదాయము నొసగు స్థిరచరాస్తులును గలవు.

అట్టిస్థితిలో హెచ్చువడ్డీగల ప్రాత ఋణమును తీర్చుటకు గావింపబడుచున్న ఈ స్వల్ప ఋణము పెట్టుబడిదారుల ఆదరణ బడయునటకు సందియ ముండదు.

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున విషమస్థితి

నగరసమీపగ్రామము శత్రువశమైనది

రుమేనియాపై రష్యను విమానదాడులు

మాస్కో, సెప్టెంబరు 15:—

దక్షిణమున స్టాలిన్గ్రాడువద్ద ఒక గ్రామము జర్మనుల వశమైనందువల్ల స్టాలిన్గ్రాడుకు వివక్తు అధికమైనది. కాని రష్యను లద్భుతమగు ధైర్యసాహసములతో పోరుచున్నారు.

బాంబుల వర్షము

మాస్కో, సెప్టెంబరు 15:—

స్టాలిన్‌గ్రాడు నగరమువరకు పోవుదారిలో తమకు ఎట్టి ప్రతిఘటనము లేకుండుటకై ఆ మార్గమునగల రష్యను సేనలను నుసిచేయు నిమిత్తము జర్మను విమానములు బాంబులవర్షము కురిపించుచున్నవి. ఆ బాంబుల ధాటి మనుష్యులనే గాక ఆ ప్రదేశములోని ఇతర జీవరాశులను కూడా భస్మము చేయునేమో అను సందేహముతోచుచున్నదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాసెను. నగరముయొక్క సలుపలి రక్షణలలో నున్న రష్యను సేనల పైనను, నగరమునకు తూర్పునుండి వాల్గానదిమీదుగా వాటికి వచ్చు సప్లయిలమీదను విడుమరలేకుండ బాంబులు పడుచున్నవి. సప్లయిలు రాకపోవుట ఇచ్చటి రష్యనులకు చిక్కుసమస్యగా ఏర్పడినది.

జర్మనువిమానబలాధిక్యత

ఇచ్చట రష్యను విమానములకన్నను జర్మను విమానములసంఖ్య చాలా అధికము. క్రొత్త జర్మనువిమానము లిటీవల తెప్పింపబడినవి. కొద్ది సంఖ్యగానున్నను రష్యను విమానములు నగరమును రక్షించుకొనుచు, ఎదిరివిమానముల పోటులకు జవాబుచెప్పుచు పైగా డాన్‌నదిమీదుగా జర్మనుకవచ్చు సప్లయిలను బాంబులు వేసి నాశనము చేయుచున్నవి.

కొన్నివందల శత్రువిమానములు

స్టాలిన్‌గ్రాడుకు దక్షిణమున నిన్నకొన్ని వందల జర్మను బాంబరువిమానములు వచ్చి నగరమునకు పోవుదారిని, తమ సేనలకు ప్రతిఘటనము లేకుండ సుగమ మొనర్చుకొనుటకై వేలకొలది బాంబులు పడవేసెను.

దక్షిణమున

స్టాలిన్‌గ్రాడుద్వారములవద్ద పోరాటము జరుగుచున్నట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి పంపిన వృత్తాంతములో కలదు. దక్షిణపు తీరమున నగరమునకు చాలా దగ్గరగా నున్న ఒక గ్రామము శత్రుహస్తగతమగుటవల్ల రష్యనులకు విపరీతపరిస్థితి ఏర్పడెను. ఈ గ్రామము ఇంతవరకు చాలాసార్లు చేతులు మారినది. యుద్ధములో అతిముఖ్యస్థలమగుటచేత, దీనికిగాను జరిగిన పోరాటములలో ఉభయపక్షములవారును చాలామందిని బలియిచ్చిరి. నిన్న శత్రుటాంకు లనేకము రష్యనుఫిరంగి సుండ్లకు బద్దలయ్యెను. రెండు రుమేనియను సైనికకంపెనీలు నిర్మూలమయ్యెను. ఇటీవల ఈప్రదేశంలో 4 వేలమంది శత్రుసైనికులు మృతిపొందినట్లు లెక్కతేలినది. చాలా యుద్ధసామగ్రి పట్టుపడినది. ఒక చోట శత్రుసేన బలవంతముమీద త్రోసుకొనివచ్చెను. ఇంకొకచోటను అట్లుత్రోసుకొనివగలిగెనుగాని చివరకు నిలువజాలక వెనుకకు తగ్గెను. కాని తమపటాలమొకటి నాశనమైన, అదేస్థలమునకు రెండు పటాలములను జర్మనులు పంపుచున్నారు. పదిటాంకులు నాశనమైన, 20 టాంకులను పంపుచున్నారు. ఏమాత్రము లోభించుటలేదు.

పడమర క్రొత్త శత్రుసేనలు

స్టాలిన్గ్రాడుకు పడమర క్రొత్త శత్రుసైనిక డివిజనులు వచ్చినవి. క్రొత్తగా వచ్చిన శత్రుసైనికులసంఖ్య కొన్నివేలుండును. వారికి సహాయముగా క్రొత్తటాంకులు వచ్చెను.

ఈ ప్రదేశంలో నిన్న 6 వేలమంది శత్రుసైనికులు హతులైరి. వారివి నూరుటాంకులు పెడిపోయెను. ఒక్క చిన్నస్థలము కొరకు 600 మంది జర్మను సైనికాధికారులును సైనికులును ప్రాణములు కోల్పోయిరి. ఇంకొక చోట నూరుమంది శత్రుసైనికులు మరణించినట్లు లెక్కతేలెను. ఇంకొకచోటినుండి తనను వెళ్లగొట్టినందుకుగాను కసితో శత్రువు ఆచోటుపై 500 వ్రేలుడు బాంబులు పడవేసెను.

రష్యను తిరోగమనం

కొన్ని స్థలములలో యుద్ధము భయంకర స్వరూపము వహించినది. ఒకచోట రష్యనులు స్వరక్షణకై వెనుకకు పోక తప్పినది కాదు.

ఉత్తరమున మరల శత్రు సంరంభం

స్టాలిన్‌గ్రాడున కుత్తరమున ఏడురోజుల నుండి ఊరికే ఉన్న జర్మనులు మరల పెద్ద యెత్తున విజృంభణము ప్రారంభించిరి.

జర్మను సేనాని ఉత్తరువు

ఉభయసైన్యములకు రోషము హెచ్చుటవల్ల యుద్ధము చాలా భీషణమైనది. అడుగు అడుగుగా ఆక్రమించి యైనను నగరమును పట్టుకొనవలెను, గాని జాగుచేయ కూడదని జర్మనుసేనాని వాన్ బాక్ గారు తమ సేనలకు కఠినముగా ఉత్తరువు చేసిరి.

శత్రుసైనిక నష్టము

కొన్ని మహాపట్టణములను నింపివేయుటకు వలయునంతమంది జర్మనులు స్టాలిన్గ్రాడు రంగములో మరణించిరి. చిన్న చిన్న స్థలములలోకూడ వెయ్యిమంది జర్మనులు మరణించుట ఇప్పుడొక అబ్బురముగాలేదు. సామాలైనది. దూరపు నుండి ఫిరంగులు ప్రేల్చుకొనుటకాక ఉభయ సైన్యములును ఎదుటపడి దగ్గరకువచ్చి నగరద్వారములవద్ద పోరుసాగించు చున్నవి.

శత్రుసేనలలో తిరుగుబాటు

రష్యను ఫిరంగిగుండ్లకు తాళజాలక వెన్నిచ్చిన రుమేనియను సైనికదళముమీద క్రోధముతో జర్మనులు ఫిరంగులుప్రేల్చిరి. ఒకప్రక్క రష్యను ఫిరంగులవల్లను, ఇంకొకప్రక్క జర్మనుల ఫిరంగులవల్లను 500 మంది రుమేనియనులు రెప్పపాటుకాలంలో విగత జీవులైరి.

జర్మనుల కష్టములు

విచీ, సెప్టెంబరు 16:—

విచీరేడియో వృత్తాంతము:—

"స్టాలిన్గ్రాడులోని రష్యను సైన్యము నిస్సారము నిస్సహాయమును ఐనదనీ, తలచుట పొరపాటు. నగరము సమీపమున నున్న ఫ్యాక్టరీల ప్రదేశములో యుద్ధము జరుగుచున్నది. ఉక్కుపలకలచేత పూర్తిగా కప్పబడి 3 అడుగుల మందముగల కోటలగోడలను జర్మనులు ఛేదించవలసియుండును.

వాల్గా నదిఒడ్డుననున్న కొండలలోనుండి ఆకస్మికముగా రష్యనుసేనలు మీదపడుచున్నవి. ఆనదిమీదుగా వంతెనలుదాటి క్రొత్త రష్యనుసేనలు నగరమును ముసురుకొనుచున్నవి. జర్మను విమానాలు బాంబులువేసి ఈ వంతెనలను ఎంతశీఘ్రముగా ధ్వంసము చేయుచున్నవో, అంతకన్న శీఘ్రముగా రష్యనులు వాటిని మరమ్మతు చేయుచున్నారు. అతి రహస్యస్థలములలో రష్యను ఫిరంగులగుంపులు కలవు. వాల్గా నదికి అవతల అనగా తూర్పున గొప్ప రష్యను విమానబలము నివాసమేర్పరచుకొని అనుక్షణమువచ్చి జర్మనుసేనలను వేధించుచున్నది. స్టాలిన్గ్రాడు నగరములో బాంబులు రగులకుండ భూగర్భమున రష్యను సైనికులకు నివాసములు గలవు."

కాకసస రంగం

రష్యను తిరోగమనం

కాకసస తూర్పుభాగమున మజ్దాక్ ప్రదేశములో గ్రాజ్నిమార్గమున టెరెక్ నదిని దాటి నదియొక్క దక్షిణతీరమునకు వచ్చిన జర్మనుటాంకు నివహములతో పోరి రష్యనులు కొంచెము వెనుకకు తగ్గిరి. కాని జర్మను లింకను ముందుకు రాకుండ నిరోధింపగలిగిరి. రెండు స్థలములనుండి శత్రువును తరిమివేసినట్లు రష్యను ప్రకటనలో కలదు.

ఇతర రంగములు

మాస్కోరంగంలో రష్యనులు ముందుకుపోయి కొన్ని గ్రామముల నాక్రమించుకొనిరి. రష్యనుల వెనుకకు చేరుటకు ప్రయత్నించిన జర్మనుసేన నామరూపములు లేకుండపోయినది.

చాటుమాటున యుద్ధము చేయుచున్న రష్యనుసైనికులు జర్మనుసైనికులు నిండియున్న రెండు రైళ్లను పట్టాలమీదనుండి తొలగించిరి.

వరోనెజు రంగంలో వరోనెజుకు దక్షిణమున డాన్‌నది పడమటి తీరమునుండి రష్యనులను తరిమివేయు శత్రుప్రయత్నమును, రష్యనుఫిరంగులు భగ్నముగావించెను. రష్యను ఫిరంగుల బారినుండి తప్పించుకొన్న జర్మనుటాంకులు మందుగనులున్న ప్రదేశములో చిక్కుకొని పేలిపోయెను.

సాలమనుదీవులవద్ద కొత్తపోరాటం

జపానువారి కొత్త యుద్ధసన్నాహములు

లండను, సెప్టెంబరు 15:—

పసిఫిక్కు మహాసముద్రములోని అమెరికను నావికాదళముతోనున్న రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాసెను:—

సాలమనుదీవులవద్ద కొలబిరారములలోనే జపానువారు మరొక పెద్ద పోరాటమును సాగించుటకు తగిన సన్నాహములు చేయుచున్నారు. ఇచట ఈ పర్యాయము జరుగబోవు యుద్ధములో జయాపజయములు నిర్ణయము కాగలవు. ఇచట జపానువారి ఆక్రమణలో నున్న కొన్ని దీవులలో గతమాసం జపానుసేనలు ఎక్కువగా చేర్చబడెను. కొన్ని చిన్న పోరాటములు జరిగెనుగాని అందువల్ల ఫలితపర్యవసాన మేమియు లేదు.

మిత్రమండలి విమానదాడులు

టెనింబరు దీవులమీదను, బవెన్ స్ట్రాన్లీ ప్రాంతంమీదను సావుస్లాకీమీదను మిత్రమండలి విమానములు దాడిచెసి బాంబులు వేసెను. టిమారుదీవికి సమీపంగా టెనింబరుదీవి కలదు. టెనింబరుదీవులలో చేరిన యమదెనా లంకలో సవుస్లాకే అనునది ఒక పట్టణము.

ఒసెను స్ట్రాన్లీ అనునది న్యూగినియాలో కలదు.

సాలమనుదీవులలో పట్టుకోబడిన జపాను సైనికులు

పరల్‌హార్బరు, సెప్టెంబరు 15:—

సాలమను దీవులలోని గ్వెదాలు కెనాలు లంకలోను టులాగీ లంకలోను 450 మంది జపానుసైనికులు ఖైదీలుగా అమెరికనులచే పట్టుకోబడిరి. వీరందరు తాము చంపివేయబడుదురని భయపడుచుండిరి. కాని అమెరికనులచే జిక్కినతర్వాత చాలా ఆదరణ వారికి చూపబడెను. అందువల్ల ఆ జపానుసైనికులు తిరిగి జపానుకు వెళ్లమని ప్రతిజ్ఞ చేయుచున్నారు.

"భారత జాతీయ పత్రికల కాంగ్రెసు"

ఆగిపోయిన పత్రికల సంపాదకుల సభా తీర్మానములు

బొంబాయి, సెప్టెంబరు 15:—

ఆగిపోయిన పత్రికల సంపాదకుల సభ తీర్మానముల సెన్నింటినో చేసిన పిదప నేటితో ముగింపబడెను.

ఈసభలో 'ఇండియనుసేవనలిస్టు ప్రెసు కాంగ్రెసు'గా పనిచేయునట్లు ఒకతీర్మానం చేయబడెను.

అ. భా. పత్రికా సంపాదకులసభస్థాయి సంఘము ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో జాతీయ పత్రికలకు మార్గదర్శకంగా ఉండలేదను నభిప్రాయమును దెల్పుతూ, భారతజాతీయ పత్రికలు వారితో కలసి పనిజేయుట కిక ముందు అవకాశముండెదని నిర్ణయించిరి మరొక తీర్మానమునందు ప్రెసు అడ్వైజరీ పద్ధతి అసంతృప్తికరముగ నున్నదని తెలుపుతూ దానిని వెంటనే రద్దుజేయవలెనని కోరిరి.

మహాదేవదేశాయి మరణమునకు విచారము దెల్పుచు నొక తీర్మానముచేసిరి.

ఇండియను సేవనలిస్టుప్రెసు కాంగ్రెసు కార్యవిధాన నిర్మాణమును తయారుచేయుటకు ఒక వర్కింగుకమిటీ నియమింపబడెను. అందు గోయెంక, దేవదాసుగాంధి, రామారావు, కే. పి. నారాయణ, శ్యామలదాసు గాంధిగారలు సభ్యులుగ నుందురు. అని యన్నై వెడుప్రెసు వార్త తెలుపుచున్నది.

చెన్నరాష్ట్ర పరిస్థితి

మదరాసు, సెప్టెంబరు 16:—

12 వ తేదీ రాత్రి తూత్తుకుడిలో రెండు కట్లుదుకాణాలు కొల్చివేయబడినవి. అందొకదానిలో కాపలా ఉన్నవాడు వాని భార్య చనిపోయిరి అని ప్రభుత్వ ప్రకటన దెలుపుచున్నది.

రష్యను విమానదాడులు

రష్యనువిమానములు రుమేనియా ముఖ్య పట్టణమగు బుకారెస్టుపైనను, ప్లోయెస్టీపైనను ఆదివారంనాడు దాడిగావించెను. ప్లోయెస్టీ పట్టణము మండిపోయినది. బుకారెస్టునగర దక్షిణభాగములో ఆయుధాగారము పైనను గ్యాస్ ఆక్సిజను తయారుచేయు యంత్రాగారములమీదను బాంబులుపడి మంటలు చెలరేగెను.

రాయబారాల భంగకారణము

గాంధిజీపై క్రిప్సు ఆరోపణ

సి. రాజగోపాలాచారిగారి ఖండన

మదరాసు, సెప్టెంబరు 14:—

'కాంగ్రెసువారితో రాయబారాలు భంగమగుటకు గాంధిగారే కారణము' అని పార్లమెంటుసభలో సర్ స్టాఫర్డుక్రిప్సుగారు మళ్లీ అసత్యమైన ఆరోపణ చేశారు. దీనిని ఖండిస్తూ సి. రాజగోపాలాచారిగారీ లేఖ ప్రకటన చేశారు.

"క్రిప్సుగారి ఆరోపణ శుద్ధ అబద్ధము. గాంధిగారిప్పుడు నిర్బంధంలో వుంచబడినందున ఆయన దీనిని ఖండించగల స్థితిలో లేరు. ఢిల్లీలో క్రిప్సుగారికీ నీ కాంగ్రెసు నాయకులకునూ రాయబారములు జరిగినపుడు అవి ప్రారంభమైనది మొదలు ముగిసేవరకున్న నేను ఢిల్లీలోనే వున్నాను. మహాత్ముడు కడపటిరోజులలో ఢిల్లీలో లేనే లేడు. కావున రాయిబారములు విఫలమగుటకు మహాత్ముడు బాధ్యుడుకాడని నేను నిర్ధారణగా చెప్పగలను. సంభాషణలు ప్రారంభమైన మొదటిరోజున మహాత్ముడు ప్రతికూలాభిప్రాయమును తెలిపినమాట నిజమే కాని కాంగ్రెసు కార్యసంఘమువారు తమ పద్ధతిప్రకారమే క్రిప్సుగారితో రాయబారములను జరిపారు. ఈ ఆపనిందను గాంధిగారిమీద క్రిప్సుగా రిదివర కొకసారి మోపారు. అప్పుడు కాంగ్రెసు నాయకులు దానిని పూర్తిగా ఖండించారు. కాని క్రిప్సుగారి నీమనోవ్యాధి ఇంకాబాధిస్తూనేవుంది. ఏఆధారములను బట్టి క్రిప్సుగా రీలాగు నమ్ముతున్నారో నాకు తెలియదుగాని యీ కథ కేవలము కల్పితమే. ఎవరోవకరు క్రిప్సుగారిని మోసంచేశారని తోస్తుంది. క్రిప్సుగారు హఠాత్తుగా రాయబారాలను రద్దుచేయుటకుకూడా నిరాధారమైన యీ నమ్మకమె కారణమని నే ననుకుంటున్నాను. క్రిప్సుగారి కిటువంటి అసత్యమైన నమ్మకమును కలుగజేసినవారు ఇండియా బ్రిటను దేశములకు మిక్కిలి గొప్ప ద్రోహమును చేశారు. ఇప్పుడు దేశములో కలిగిన దుస్థితికికూడా వారే బాధ్యులనుట కేమీ సందేహం లేదు." (అ. ప్రె.)

భారతశిల్పము- డాక్టరు రాయిచౌదరిగారి ప్రసంగం

మద్రాసు, సెప్టెంబరు 15:—

టి. ఆర్. వెంకటరామశాస్త్రి ఎండౌమెంటు ఉపన్యాసము ఈ సంవత్సరం ప్రభుత్వ చిత్రకళాశాల ప్రధానాధ్యాపకులు డాక్టరు పి. రాయిచౌదరిగారిచే ఇవ్వబడెను. నిన్నటిదినం సాయంకాలం శ్రీ చౌదరిగారు భారతశిల్పముగూర్చి ఉపన్యసించిరి.

ఆనందమును కలుగజేయుటయే శిల్పి ఆదర్శమనియు, ఒక రాయిలో ఒక భావమును స్ఫురింపచేయుట ఆతనికార్యమనియు చౌదరిగారు చెప్పిరి. ప్రకృతిని అనుసరించినదే శిల్పము కాదనియు, ఆనందము నొసగు విధమున ప్రకృతి వైచిత్ర్యాలను మానవ హృదయానికి విశదపరచడం శిల్పి ఉద్దేశమనియు శిల్పములో ప్రత్యేకత లేదనియు, ప్రాక్పశ్చిమశిల్పవిద్యను సమన్వయ మొనర్చి ఆ రెండింటిలోను ఉత్తమమైన వాటిని సమ్మేళనమొనర్చుట ఉత్కృష్టమార్గ మనిరి.

మాజికులాంతరుసహాయముతో శ్రీ రాయిగారు ఉపన్యాసమొసగిరి. సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు గారు అధ్యక్షత వహించిరి.

అడ్వకేటుకు రెండేండ్ల కఠిన శిక్ష

సైదాపేట, సెప్టెంబరు 15:—

సెంటు థామస్ మౌంటు సమీపమున ఆదంబాకం గ్రామవాసియైన కాంగ్రెసు వాదియు, అడ్వకేటు నగు శ్రీ యస్. రామకృష్ణయ్యరుగారికి ఆక్షేపణీయమగు కరపత్రాలు పంచిన నేరమునకై సైదాపేట సబు డివిజనలు మేజస్ట్రేటు నిన్న సాయంకాలము రెండేండ్ల కఠిన శిక్ష విధించెను. (అ. ప్రె.)

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 16:—

మదరాసు గవర్నరు దంపతులు నిన్న రాత్రి నీలగిరి ఎక్స్‌ప్రెసులో ఉదకమండలమున కేగిరి.

సర్ ఏ. పి. పాత్రో, సర్ యం. డి. దేవదాస్‌గార్లు నేడుదయమున ఢిల్లీకివెళ్లిన.

డి॥ బి॥ సి. యస్. రత్నసభాపతి మొదల్యారుగారు కోయంబత్తూరునుండి నేడు నన్నెపురికి వచ్చిరి.

చైనా యుద్ధము

చుంకింగు, సెప్టెంబరు 15:—

కిన్హ్వాకు 20 మైళ్లదూరమున నున్న పూయీ చైనీయుల వశమైనది. లాంచీ నగరమును మూడు వైపులనుండి చైనీయులు ముట్టడించుచున్నారు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

భ్రమనప్రాసలేహ్యం 4.
క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥ వాటిని ఖండించి రక్తవృద్ధిని చ్చును. తు॥ 20ప॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అతిమూత్రము
అతిమూత్రమునకు శ్రేష్ఠమయిన నివారిణి. కోపల్‌ట్రా పారిస్ (ఫ్రాన్సు) లో నేమనలో లేబొరేటరీవారిచే రిజిస్టరుచేయబడి కంట్రోలు చేయబడుచున్న ఔషధము. వివరములుగల పుస్తకము ఉచితము. స్టాకిస్టులు: అప్పా అండ్ కో, మద్రాసు.
COPALTRA & CO., LTD.
34, New Bhatwadi St.,
Bombay, 4.
కోపాల్‌ట్రా

ఫ్యాన్సీ లివర్ గడియారం రూ. 6/8/-

స్విస్ మేడ్, టైము సరిగా చూపును. 5 సం॥లు గ్యారంటీ ఫ్యాన్సీ లివర్ జేబుగడియారం రు 6/8/- మేలైనది రు 7/8/- క్రోమియంకేసు రిస్టువాచి రు. 9/- గోల్డెక్ రు10/- లేడీసైజు రు12/- రోల్డుగోల్డు రు 14/8/- రెక్టాంగులర్ రు15/8/- రోల్డు గోల్డు 4 జాయల్సు 10 సం॥ గ్యారంటీ రు 18/8/- మేలురకం రు 20/- పోస్టేజి అ. 10 లు అదనము, మే రెంటికైన ఆర్డరు యిచ్చినవారికి పోస్టేజి ఉచితము.
H. DAVID & CO, P.B. 11424, CALCUTTA.

పోట్లకు, నొప్పులకు
ఇంతకంటె
మంచిమందు లేదు


లీటిల్స్
ఓరియంటల్ బాం
వాడినంతనే బాధతగ్గును.

మలబద్ధకము తత్సంబంధమగు ప్రేగుల వ్యాధులకు
పారగాల్
వాడుడు

పారఫిన్ ఆయిల్, అగర్, ఔషధములతో తయారుచేయబడిన శ్రేష్ఠమైన, తీయని ఔషధము.
దీనిని సేవించినయెడల సుఖవిరేచనమగునట్లు జేయును.
BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
ఏజంట్లు:
యన్. డి. గౌండర్ అండ్ కో., 17, సైలర్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు.

గుడివాడలో అరెస్టులు

కళింగపట్నం పోస్టాఫీసువద్ద అల్లరి

(మా విశేషరులవద్దనుండి)

గుడివాడ, సెప్టెంబరు 15:— తాడుపుగంటి లింగయ్యచౌదరి, ఆచంట రామప్రహ్మం, కె. వెంకటరెడ్డి, ఆచంట రామచంద్రరావు, వై. వెంకటనారాయణ, కె. హెచ్. వెంకటేశము, జి. రామస్వామి, పి. నాగప్పగార్లను వై ల్వేచట్టం 126 సెక్షను కింద గుడివాడ పోలీసుయినస్పెక్టరు మొన్న గుడివాడలో అరెస్టుచేశాడు.

శ్రీకాకుళం

సెప్టెంబరు 12:— శ్రీకాకుళమునకు 16 మైళ్లు దూరములోనున్న కళింగపట్నం పోస్టాఫీసుకు మొన్న 10 తేదీ రాత్రి కొందరు తుంటరులు వచ్చి పోస్టుమాస్టరుగారిని మేల్కొనపరచి బలవంతముపైని తాళము లడిగి యున్నవగరు తీసుకొని స్టాంపులు వగైరాలు, రికార్డులు, ఫర్నిచరులను బయటకు తీసుకువచ్చి కాల్చివేసిరి.

నిన్న 11 తేదీ ఉదయము శ్రీకాకుళం పోలీసు సబుయినస్పెక్టరు శ్రీ వి. వి. శిఖామణిగారు రిజర్వుతోవెళ్లి ఇన్వెస్టిగేషన్ చేసిరి. సాయంకాలం జిల్లా పోలీసు సూపరెండెంటుగారుకూడా కళింగపట్నం వెళ్లిరి.

మొన్న 9 తేది అరెస్టుచేయబడిన శ్రీ పీలేటి నరసింహస్వామిగారిని శ్రీకాకుళం జాయింటు మేజస్ట్రేటు శ్రీ డి. జె. సి. కాలీ ఐ. సి. ఎస్. గారు లెక్కలి క్యాంపులో విచారించి, డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు సెక్షను 34 (6) హెచ్. 36 (1) సి-ల క్రింద 1 సం॥ కఠిన శిక్ష 'సి' క్లాసు యిచ్చిరి. శ్రీ బులుసు వెంకటరత్నంగారిని అదేనేమే లెక్కలి క్యాంపులో విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద 36 (6) సెక్షను క్రింద 1 సం॥ కఠిన శిక్ష 'సి' క్లాసు యిచ్చిరి.

పొన్నూరు విద్యార్థుల అరెస్టు

సెప్టెంబరు 13:—ఇచ్చటి హైస్కూలులో మొన్న, పోయిన సోమవారంరోజున పోలీసువారు విద్యార్థులందరిలోనుండి 11 మందిని పోయినవెల 12, 13 తారీఖులలో జరిగిన అల్లరులలో పాల్గొన్న వారలనుగా గుర్తించుకొని వెళ్ళిరి. నిన్న 11 మందిని యిదివరలో అరెస్టు చేసియుంచిన 5 గురు విద్యార్థులను బాపట్లపోలీసుకొనివెళ్లి, అచ్చట క్యాంపుచేసియున్న ఒంగోలు బాయింటు మాజస్ట్రేటు శ్రీ దాసుగారియెదుట హాజరుపరచినారు. 16 తారీఖున ఒంగోలులో విచారణకు వాయిదావేసినారు. వీరు ఇండియా డిఫెన్సు చట్టం 35 రూలు క్రింద అరెస్టు చేయబడినారు. ఎవరికిని గూడ బెయిలు నివ్వబడలేదు.

హిందూపురములో నిషేధపుటుత్తరువు

హిందూపురము, సెప్టెంబరు 13:— నేటికోజు అనంతపురముజిల్లా కలెక్టరుగారి ఆజ్ఞ ననుసరించి, హిందూపురము తాలూకా మ్యాజిస్ట్రేటువారు. "హిందూపురములోగాని, తాలూకాలోని పరిసరగ్రామాంతములందుగాని నేటినుండి 2 నెలలవరకు కాంగ్రెసుకు సంబంధించిన బహిరంగసభలుగాని, ఊరేగింపులుగాని జరుపకూడదు. ఈ ఆజ్ఞలను పాటించనివారిని భారతదేశరక్షణ చట్టముక్రింద అరెస్టు గావించబడును." అని టముటమాచేయించిరి.

నంద్యాల

సెప్టెంబరు 13:— పాణ్యం గ్రామమునందు గురువారం రోజున పోలీసువారు గావించిన సోదాల సందర్భమున జిల్లాబోర్డు ప్రాథమికపాఠశాల వుపాధ్యాయులను శ్రీయుత జి. నారాయణగారి గృహమును గూడా సోదాజేసి రనియు ఆక్షేపణకరమగున వివ్వియును గొరకలేదనియు తెలియుచున్నది.

శ్రీయుత ఆర్. కంబగిరిరాజుగారి గృహమును సోదాజేసి కొన్ని ఆక్షేపణీయములగు వాటిని దీసుకవెళ్లిరి.

ఆ క్షేపణకరమగు నినాదముల బల్కినందులకై గుంటూరువాస్తవ్యులగు శ్రీయుత పి. గురునాథశర్మగారిని, శ్రీయుతులు కే. వెంకటసుబ్బయ్య, పి. సుబ్బరత్నంగార్లను ఇండియా రక్షణచట్టం క్రింద నిన్నటి సాయంత్రమున స్థానిక పోలీసువారు అరెస్టు గావించిరి.

ప్రొద్దుటూరు

సెప్టెంబరు 14:— 12 సంవత్సరముల పైగా న్యాయవాదివృత్తియందును కొంతకాలము జిల్లాబోర్డు వైసు ప్రెసిడెంటుగనున్న యీ పట్టణం శ్రీ ఎ. బాలనాగాయణ రెడ్డిగారు (బి. యస. బి. యల్.) ప్రభుత్వమువారి నిర్బంధవిధానముపై తమ అసమ్మతిని ప్రకటించుటకై చేపట్టినవను నుండి కోర్టులకు పోవుట మానుకొనియున్నారు.

చీరాల

సెప్టెంబరు 14:— ఈగ్రామములో ఒక మాసము రోజులనుండి అమలు వున్న కర్ఫ్యూ వుత్తరువు మరియు 144 సెక్షను, ఈ నెల 12 వ తేదీనుండి రద్దుపరుపబడినవి.

బళ్లారి

సెప్టెంబరు 15:—నిన్న ఆలీపురం కైయిలులో అల్లరి జరిగినమీదట కైయిలు వార్డర్లు లాఠీచార్జి చేసినట్లు ముగ్గురకు బలమైన గాయములు తగిలినట్లు తెలియుచున్నది. ఇంతలగూర్చి విచారణ జరుగుచున్నది.

ఇచట మ్యునిసిపలు హైస్కూలులోని పూరిపాకలు నేడు మధ్యాహ్నం తగులబెట్టబడినవి. నష్టం వేయిరూపాయలవరకుండును. పోలీసువారు మంటలనార్పిరి. ఎట్లా తగులబడ్డయ్యో విచారణచేస్తున్నారు.

ఇక్కడికి 12 మైళ్ల దూరంలో వున్న కడతిని రహదారి బంగాళాకు యెవరో నిప్పంటించినట్లు తెలిసినది. కేలు బజారు పోలీసువారు విచారించుచున్నారు.

బాపట్ల

సెప్టెంబరు 15:— ఒంగోలు సబ్-కలెక్టరుగారు చీరాల కాపురస్తుడు శ్రీ అనుమోలు చంద్రయ్యగారిని డిఫెన్సు రూల్సు క్రింద 2 సంవత్సరముల కఠినశిక్ష అర్డినెన్సు స్పెషల్ కోర్టుక్రింద విధించిరి.

నిడుబ్రోలు

సెప్టెంబరు 15:— నిడుబ్రోలు రయిల్వేస్టేషనులో ప్రయాణికులకు 15 వ తేదీనుంచి టిక్కెట్లు యివ్వమని రయిల్వేఅధికారులు ఆర్డర్సు యిచ్చిరి. యీరోజునుంచి పాసెంజర్సు బుకింగు ప్రయాణికులకు రాకపోకలకు టిక్కెట్లు యిచ్చుచున్నారు.

నంద్యాల

సెప్టెంబరు 14:— గాజులపల్లి గ్రామమందలి జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాల వుపాధ్యాయులను శ్రీయుత ఈ. బలరాంరెడ్డిగారిని స్థానిక పోలీసు సర్కిలు యిన్‌స్పెక్టరుగారు ఇండియా రక్షణ చట్టముక్రింద అరెస్టుజేసి యిచట సబ్‌జైలునందుంచియున్నారు. (స్వ. వి.)

ఏలూరు

సెప్టెంబరు 14:—పాలకొల్లు పురపాలక సంఘాధ్యక్షులైన శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి యం. యల్. ఏ. (సెంట్రల్) గారిని, కాకర్ల భాస్కరరావు(పాలకొల్లు) శ్రీ బొడ్డుపల్లి నరసింహం (కొవ్వూరు పంచాయతిబోర్డు అధ్యక్షులు) గారిని, డిఫెన్సు రూల్సుక్రింద డిటెన్షన్ నందుంచుటకు ప్రభుత్వమువారు రుత్తర్వులు ప్యాసుచేసినందున, వారిని మువ్వురనూ ఈ రాత్రి మెయిలులో రాయవేలూరు జైలునకు తీసికొనిపోయిరి.

పెంటపాడు విద్యార్థులకేసులు

తాడేపల్లి గూడెం, సెప్టెంబరు 15:— నేడు నిడుదవిజనలు మేజస్ట్రేటు (కొవ్వూరు) కె. రాజరత్నంగారు తాడేపల్లిగూడెం తాలూకా పెంటపాడులో ఆగస్టు 19 తేదీన జరిగిన అల్లర్ల సందర్భములో అరెస్టయిన గోపరాజు కృష్ణమూర్తి, కాళ్లకూరి వరప్రసాదరావు, మెండు నరసింహారావు, మండలపర్తి చలపతిశర్మ, కిలారి వేంకటరావు, వట్టి వేంకటరావుగార్లను విడుదల చేశారు.

వరదా బ్రహ్మానందం, తాడేపల్లి ముసలయ్య, బేతి రెడ్డి సత్యనారాయణరెడ్డి, మండలపర్తి సారంగపాణి దుగ్గాప్రసాదరావు, చిలకూరి వీరభద్రరావుగార్లపై కేసు కొట్టివేయవలెనని వాయిదా వేసిరి. ఇందులో సత్యనారాయణరెడ్డిగారు నేర మంగీకరించిరి.

తాడేపల్లిగూడెం

సెప్టెంబరు 15:—ఆగస్టు 19 వ తేదీని పెంటపాడులో జరిగిన అల్లర్ల సందర్భమున తాడేపల్లిగూడెం పోలీసువారు ఆదివారం రాత్రి తాళ్ళ ముదునూరుసాదులో బేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డిగారిని రూలు 35 ఇండియారక్షణ చట్టముక్రింద అరెస్టుచేసిరి.

బెజవాడలో పికెటింగు

సెప్టెంబరు 15:— ఈ రోజున ఘోలింగరు సతిగారి నాయకత్వమున పదిహేను మంది స్త్రీలన్న ఇండ్లవద్ద పికెటింగు మొదలు పెట్టిరి. పికెటింగు శాంతముగా జరిగిపోయెను.

నాయుడుపేట

నూజివీడు, సెప్టెంబరు 14:— నిన్న నాయుడుపేట గణపతి అయ్యరుగారిని వాలంటీరులు వ్రాయించిన గ్రామములో అంటించినారన్న నేరముక్రింద అరెస్టుచేసిరి. రాత్రి బస్సులో గూడూరు సబ్‌జైలునకు తీసుకొనివచ్చిరి.

బొంబాయిలో లాఠీఛార్జి

సతారాజిల్లా ఇస్లాంపూరులో తుపాకుల కాల్పులు

జగత్ నారాయణలాలుగారి అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 15:— మాండ్వివద్ద జనులు చిన్నచిన్న ఊరేగింపులు జరుప యత్నించినపుడు పోలీసులు లాఠీఛార్జీ చేయుటవల్ల 6 మంది గాయపడిరి.

మహాత్మాగాంధి కార్యదర్శి శ్రీ మహాదేవదేశాయిగారు చనిపోయి యీనాడు మానికమసుటచేత ఉదయమునుండి జనులు తండోపతండములుగా ప్రార్థనలు జరుపుటకుగాను మాండ్వీప్రాంతమున సమావేశమైరి. అంతేకాకుండే పోలీసులక్కడ సిద్ధంగానుండిరి. జనులు తాము మౌనంగా ప్రార్థనలు జరిపి వెళ్లునట్లు పోలీసులకు నచ్చచెప్పినందున వారందుకు అనుమతించిరి. మౌనంగా ప్రార్థనలు జరుపుచున్న సమయమున వేరే నైపులనుండి చిన్నచిన్న ఊరేగింపులు కాంగ్రెసు జెండాలతో వచ్చి కాంగ్రెసు ఉద్యోగవాక్యాలను కేకలువేసిరి. అపుడు పోలీసులు జనసమూహములను చెదరిపొమ్మని వుత్తరువు చేసిరి. అందుకు జనులు నిరాకరించినందున పోలీసులు లాఠీలు ప్రయోగించి జనసమూహమును చెదరగొట్టిరి. లాఠీఛార్జిలో పలువురు గాయపడిరి 6 మంది ఆసుపత్రిలో చికిత్సపొందిరి. తరువాతకూడా జనులు చిన్నచిన్న వూరేగింపులు జరుప ప్రయత్నము చేయుచుండిరి. మధ్యాహ్నం 11 గంటలకు పోలీసులు 35 మంది వారిలోయిద్దరు స్త్రీలను అరెస్టుచేసియుండిరి

ఇస్లాంపూరులో పోలీసు కాల్పులు

బొంబాయి, సెప్టెంబరు 15:— బొంబాయిరాష్ట్రమంతటను పరిస్థితులు నేడుశాంతంగానేయున్నట్లు ప్రభుత్వప్రచారశాఖోద్యోగి వెలువడజేసిన పత్రికాప్రకటన తెలుపుచున్నది.

సెప్టెంబరు 30వ తేదీని సతారాజిల్లాలో ఇస్లాంపూరునందొక సంఘటన జరిగినట్లు వార్త తెలుస్తున్నది.

మధ్యాహ్నమపుడు ఒక జనసమూహమును లాఠీఛార్జిచేసి పోలీసులు చెదరగొట్టిరి. కొంతసేపటికి సుమారు 1000 మంది గొడ్డళ్లతోను, యీటెలతోను కచ్చేరిమీదికి వెళ్లిరి. అపుడు వారి నాయకుని పోలీసులు అరెస్టుచేయగా జనసమూహము పోలీసుస్టేషనుపై పడ్డారు. అపుడు పోలీసులు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను. ఒకమనిషి ఆస్థలముననే చనిపోయెను. మరొకనికి ప్రాణాంతకమగు గాయాలు తగిలెను. మరి 4 గురు కూడా గాయపడిరి. అనేకులకు స్వల్పగాయాలు కలిగెను.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు, ఒకమన్లత్ దారు, ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు 11 పోలీసులు రాళ్లతో కొట్టబడిరి.

నడియా మునిసిపాలిటీరద్దు

బొంబాయి, సెప్టెంబరు 15:— కాంగ్రెసు ఉద్యమచర్యలను బలపరుస్తూ తీర్మానం గావించినందుకు నడియా మునిసిపాలిటీని బొంబాయి ప్రభుత్వం 6 మాసాల వరకు రద్దుచేసెను.

ఆసాము

సింధురాష్ట్రం:

కళాశాలలు పనిచేయుటలేదు

ఒక నెలరోజులనుండి కళాశాలలకు విద్యార్థులు సరిగా హాజరుకానందున యిప్పటివరకు కళాశాలలు మామూలుగా పనిచేయకున్నవి. ఈవారాకూడా తరగతులు జరుగలేదు.

బీహారు

మాజీపార్లమెంటరీ కార్యదర్శి నిర్బంధం

పాట్నా, సెప్టెంబరు 15:— మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జగత్ నారాయణ లాలుగారిని పోలీసులు పాట్నాజిల్లా బర్హాలో అరెస్టు చేసినట్లు యిక్కడి వార్తఅందినది.

అలహాబాదు ఏ. ఐ. సి. సి. సభలో శ్రీ సి. రాజగోపాలాచారిగారి పాకిస్థాన్ తీర్మానమునకు ప్రతికూల తీర్మానమును శ్రీ జగత్ నారాయణలాలుగారు ప్రతిపాదించియుండిరి.

చిత్తూరు

సెప్టెంబరు 14:—చిత్తూరు జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. వెంకటరామానాయుడుగారు మొన్నటిరోజు దేశరక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేయబడిరని తెలియుచున్నది.

నరసరావుపేట

సెప్టెంబరు 15:— శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరావుగారి యొక్కయు, బ్రహ్మానందరెడ్డిగారి యొక్కయు యిండ్లు పోలీసువారు సోదాచేసిరి. కాని చట్టవిరుద్ధమైన కాగితములు కనబడలేదు.

8 మందికి మరణదండన

పాట్నా, సెప్టెంబరు 14:— సైన్యంలోచేరిన తన సోదరుని పనివదలి రమ్మనికోరుటకు నిరాకరించిన పితనాంయుణ అనువానిని హత్యగావించినందుకు 8 మందికి మరణదండనను స్పెషలు క్రిమినలు కోర్టు అర్డినెన్సుప్రకారం నియమింపబడిన స్పెషలుజడ్జి విధించెనని నీఘారు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

శ్రీమతి రామేశ్వరినెహ్రూగారి అరెస్టు

లాహోరు, సెప్టెంబరు 15:— అఖిలభారత హరిజన సేవాసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరినెహ్రూగారు మరి ముగ్గురు కాంగ్రెసు స్త్రీలు దేశరక్షణ నిబంధనలక్రింద లాహోరులో యీ దినం సాయంత్రం అరెస్టుచేయబడిరి.

పోలీసులను తుపాకులతో కాల్చుట

ఒరిస్సాలో సాయుధ గూండాల చర్యలు

కటకం, సెప్టెంబరు 11:— ఆగస్టు 26 వ తేదీని కొందరు దుండగీండ్రు తుపాకులు ఆయుధాలతో నొక పోలీసుస్టేషనును దాడిగావించి పోలీసులపై తుపాకులుప్రేల్చి అక్కడి రికార్డులను ఇతర కచ్చేరీల రికార్డులను తగులబెట్టిరి. దుండగీండ్రు తుపాకులతో పాయుధులుగానుండిన ప్రభుత్వోద్యోగులు అసహాయ్యులై యుండిరి. తరువాత దుండగీండ్రు ఒకచోట పరిధాన్యమును లూటీచేసిరి. సెప్టెంబరు 3 వ తేదీని యీ గ్యాంగివారు ప్రభుత్వాభిమానులగు గ్రామస్థులమీద జరిమానాలు విధించి కొందరిని నిర్బంధించిరి. వారుఇద్దరు పోలీసు బంట్రోతులను కూడా చెరపట్టిరి. కాని ఒకడు రాత్రిసమయమున తప్పించుకొని వచ్చెను.

సెప్టెంబరు 4 వ తేదీని సుమారు 800 మంది తుపాకులతో నొక పోలీసు స్టేషను ముట్టడించిరి. వారిని కొందరు పోలీసులు ఎదుర్కొన వచ్చిరి. అపుడు దుండగీండ్రు పోలీసులపై తుపాకులు ప్రేల్చిరి. పోలీసులలో ఎవరికి దెబ్బ తగులలేదు. పోలీసులే ముగ్గురిని అరెస్టుచేయగల్గిరి. సెప్టెంబరు 8 నుండి యెట్టి అల్లరి జరుగలేదు.

ఈ గ్యాంగికి నాయకుడగు వైష్ణవ పట్నాయిక్ అను నతని ఉనికిని దెలిపి అతని అరెస్టుకు తోడ్పడేవారికి రు. 2000 మరొక నాయకుడు శ్రీ పవిత్ర మోహన్‌గారి అరెస్టుకు తోడ్పడేవారికి రూ. 1500 బహూకృతిని యిచ్చులాగున ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించియున్నది. పట్నాయిక్ పార్టీకి సహాయ్యమొసగిన గ్రామస్థులపై సామూహికజరిమానాలు విధింపబడెను.

(అ. ప్రె.)

కార్మికులసమ్మెలు

(1-వ పేజీ తరువాయి)

వేయిమందికంటె తక్కువజనం పనిచేసే కార్ఖానాలలో, 20 కంటె తక్కువ కార్ఖానాలలో రాజకీయేతర కారణాలవల్ల ఆగస్టు 9 తేది అనంతరం సమ్మెలు జరిగెను.

బొంబాయి బెంగాలు రాష్ట్రములలోనే సమ్మెలు ఎక్కువగా జరిగెను. ఇతర రాష్ట్రాలలో 112 యంత్రాగారములలో మాత్రమే సమ్మెలు జరిగెను. యంత్రాగారములను ధ్వంసంచేయుటగాని చెడగొట్టుటగాని ఎచటనూ జరుగలేదు.

ఆగస్టుమాసం రెండవవారంలో జరిగిన సమ్మెలు కేవలం జీతబత్తెములకు సంబంధించిన ఆర్థిక బాధకములతో కూడినవై యున్నవి. ఇటువంటి సమ్మెను 24 కర్మాగారములలో జరిగెను. వీనిలో మాత్రమే వేయిమందికంటె ఎక్కువమంది కార్మికులు గలవై యున్నవి.

ఏ సందర్భములలో నైనా మిల్లుల యజమానులు తమకుతామే కార్ఖానాలు మూసివేసికోలేదో తెలియదు.

తాతాకంపెనీలోని సమ్మె ముగిసినదని నేను నమ్ముచున్నాను.

అర్డినెన్సులను జారీచేయుట

కొన్ని ప్రశ్నలకు హోంమెంబరు అనుసర్ సుల్తాను అహమ్మదుగారి రిప్లు చెప్పిరి:—

సర్దారు శాంతసింగుగారి ప్రశ్న:—

అర్డినెన్సుల ద్వారా అధికారం చలాయించుటకూడదని యీ అసెంబ్లీసభ్యులు అధిక్షేపించుచున్నారని కార్యదర్శిసభ్యులు గవర్నరు జనరలుకు సలహాయిచ్చిరా?

సర్ సుల్తానుగారు:—సభ్యుల అధిక్షేపణ సంగతి నాకు తెలియదు.

ప్రశ్న:-అట్టి అర్డినెన్స పరిపాలన కార్యనిర్వహణ సభ్యులకుస్వీకృతకాదా? జవాబులేదు.

నియోగిగారు:—అసెంబ్లీ సమావేశ దినములలో అర్డినెన్సులను జారీచేయుట అయుక్తమని మీరు గవర్నరు జెనరలుకు సలహాయివ్వలేదా?

సుల్తానుగారు:—లేదు.

నియోగిగారు:—ఎందుచేత? జవాబులేదు.

ఉబ్బసపుదగ్గు
నయముచేసికొని తీరాలి
డాక్టర్లుకూడా అది
సాధ్యమనే తలచుచున్నారు

ఉబ్బసపుదగ్గుకు వైద్యులంతా 'శ్వాసహారి'నే వాడుచున్నారు. 'శ్వాసహారి' అసలు రోగకారణములనే రూపుమాపి, శరీర తత్వమునకు ఏమీ చెడుపు కలుగనియ్యదు. ఒక్కమోతాదు వాడినసరక, కఫము తగ్గిపోవును. చక్కగా నిద్రపడుతుంది. ఆహారము బాగా జీర్ణమౌతుంది. మీ ఆరోగ్యం క్రమంగా చక్కబడుతుంది. ఊపిరితిత్తులు దార్ఢ్యమును పొందుతవి. ఉబ్బసపుదగ్గుకు నిశ్చేష్టముగా పోగొట్టగలమందు ఇదే. 8 ఔ॥ రు 2 8-0; 6 ఔ॥ రు 4-2-0; 12 ఔన్సులు రు 7-0-0. పెద్ద మందుల పాపులన్నిటిలోను దొరకును.
మదరాసు స్టాకిస్టులు:
అమృత రత్నాకర ఫార్మసీ, గోవిందప్పనాయక వీధి. శ్రీ కృష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టి వీధి. అప్పా అండ్ కో, మైనాబజారు.
మాన్యఫాక్చరర్స్: డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.
ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.
పురోహిత్ శ్వాసహారి



INDIA SUPER CYCLE TYRES
గుండ్రని ఎరుపుగీత ఉండే
టయరునే కోరుడు
THE MARK OF SERVICE
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

స్నేహపుమనిత్నలమయినగు
ముఖలావణ్యమునకు
మార్గోసబ్బు నాడి మీ ముఖముమీద మచ్చలులేకుండ చేసికొనుడు. అసబ్బునుండి బయల్వెడలు క్రిమిసంహారక మరు సుగుణ నర్మము పైభాగమున కేవలము పరిస్థిర పరచుటయే కాక, అది సున్నితమైన ప్రతి చర్మరంధ్రములోకి ప్రవేశించి అచటి మలినము యావత్తు పోగొట్టును. శరీరము మృదువుగాను కోమలముగాను నుండి ఎంతో హాయిగా నుండును.
మార్గోసబ్బు మాత్రమే వేపనూనెతో తయారుచేయబడును. నర్మనిపుణులయిన్ద్దేశ్యములో వేపనూనె శరీరమునకు చాల శ్రేష్ఠమైనది. అది మీ ముఖలావణ్యము నిలబెట్టును.
మార్గోసబ్బు
టాయిలెట్ & మెడిసినల్,
కలకత్తా కెమికల్ కంపెనీ, లిమిటెడ్.
MARGO

ఈశ్వర్స్
గనోక్వెల్
అన్ని సెగలను అర్థంచుము.
24 గంటలలో గుణము.
పత్యంలేదు.
రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది.
బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.
నాలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్స్" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: రణుగు వలి గోదావరి.

ఆరోగ్యమందిరము

సర్కస్సుమైదానం, గవర్నరుపేట, బెజవాడ

ఈ యుద్ధము ముగిసేవరకు ఇచ్చట మేము చికిత్సలయందు తెరవియున్నాము. డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ఎ. ఎ. యం బి. బి. యం భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివసించుటకు చక్కని సదుపాయములు గలవు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్ 48 హాలీసురోడ్డు మౌంటురోడ్డు, మద్రాసు

సంభోగరత్నావళి (తెలుగు)

పుష్కలపుష్టి ధామృద్ధి ఇంద్రియ శుద్ధి రతిసమయము | ఇందు అనేక మర్మములు అనుభవ యోగములు ౧౧ గ్రంథము 100 శ్లోకములు గలవి. | స్త్రీసంభోగం నవయువ్వనం వీర్యవృద్ధి అనుభవ చికిత్సలు

పైపూతలు 1-0-0, పోస్టుఖర్చు రు 0-7-0.

రాజవైద్య H. M. కమాలుద్దీన్, కార్వేటినగరం (చిత్తూరుజిల్లా)

శ్రేష్ఠమైనరకము

స్వదేశీసరకు: ప్రపంచములో శ్రేష్ఠమైనదానితో తులతూగును

నవీనడిజైను; అతాబలిష్ఠమైన ఉక్కు; హెచ్చుతక్కువలేకుండా తయారుచేయబడినది; అత్యద్భుతముగా పూర్తిచేయబడినది.

బలమైనది, దృఢమైనది

'జీవితాంతము' వరకు నిలచియుండు ప్రశస్తమైన ఉక్కు ట్యూబుల చట్రము, ఖరారైన పరికరములతో తయారుచేయబడిన 'హిండ్' సైకిళ్లు బహుకాలము పనిచేయును.

క్షణగాను, మెత్తగాను నడుచును

'హిండ్' కొద్ది శ్రమతో త్వరితమైన వేగముగా పోవును. యెంతమెత్తగా పోవునో అంత వేగముగా నడుచును.

నమ్మకమైనది, పదిలమైనది

'హిండ్' బల్లపుదుడుక్కుతనములోనే సిద్ధముగానుండు నమ్మకమైన బంటు. మంచి రకములు కాదితరభాగముల పదిలమైనవిజైనుగలది. అట్లొచ్చట నిరాటంకముగా నడచును.

హిండ్ సైకిల్సు లిమిటెడ్

250 వర్లి, బొంబాయి

మేనేజింగ్ ఏజంట్లు:

ఓల్డ్ బ్రదర్స్ లిమిటెడ్.

లోకల్ ఏజంట్లు:

చిమకొలాల్ దేశాయి అండ్ కో.,

నుంకుగారివీధి, మద్రాసు.

ప్రస్తుత పరిస్థితులు – భారతశాసనసభలో చర్చ

(1-వ పేజి తరువాయి)

పాస్తులుకూడా నష్టములు అయి కాని ప్రజలందరున్ను ఆర్థికమైన ధైర్యమును పోరిమిని చూపించుట మిక్కిలి ప్రశంసనీయము. ఇది ప్రజల పుష్కలమును కారణము కిది ప్రబల నిదర్శనము. ఈ అల్లరులు యీరీతిగా జరుగవలెనని ముందుగానే నిర్ణయించబడెను. గనుక యిది తాత్కాలికోద్రేకము వల్లనే జరిగాయి అని అనగూడదు.

ఈ అల్లరులను ప్రజలలో మిక్కిలి హెచ్చుమంది యిష్టపడికంగా నిరసిస్తూనే వున్నారు. ఈ అల్లరులకు మూలకారణమైన పార్టీపట్ల హానికరమైన పలుకుబడిని పూర్తిగా ప్రతిఘటించకపోతే యీలాటి అల్లర్లు మళ్లీ మళ్లీ జరుగుతూనే వుంటాయి.

ఈ అల్లరులలో తుంటరులు నిరాయుధులైన పోలీసువారిని కూడా అతి క్రూరంగా వధించారు మొత్తం 31 మంది పోలీసువారిని వధించారు. పోలీసువారిలో మిక్కిలి హెచ్చుమందికి గాయాలు తగిలాయి.

60 స్థలములలో అల్లరుల నడుమటలో బ్రిటిషు సైనికులున్ను భారతసైనికులున్ను కూడా పోలీసువారికి సహాయము చేశారు. మరి పెక్కుచోట్ల సైనికులకు సిద్ధంగావుంచారు. శాంతముగాను సక్రమముగాను రాజకీయాందోళనమును జరిపేవారిమీద తుపాకులను కాల్చుట పోలీసువారికిన్ని సైనికులకున్ను అలవాటులేదు. ఆలాను జరిగివున్నట్టయితే "త్రిప్రేమను" అనే పదమును విమర్శకులు వాడుట సహేతుకమైవుండును. ఈ అల్లరులలో పాల్గొనవారే ముందుగా పోలీసువారిమీద దౌర్జన్యమును జరిపారు. అల్లరుల నడచివేయుటయే ప్రభుత్వమువారి ముఖ్యోద్దేశము గాని ప్రజలను శిక్షించుట ముఖ్యోద్దేశము కాదు. ఇటుపైనికూడా దొరతనమువారి వుద్దేశముతోనే పనిచేస్తూ వుంటారు.

పోలీసువారు తమ అధికారమును దుర్వినియోగము చేశారని కొందరంటున్నారు దౌర్జన్యము. నొక్కరించుటకు దీక్షపూనిన వేలకొలది ప్రజలను మిక్కిలి కొద్దిమంది పోలీసువారు చెదరగొట్టవలసివున్నది. పోలీసువారు తమ ప్రాణములనుకూడా కాపాడుకొనవలసి వున్నది. ఇటువంటి సమయములో పోలీసువారు అతి మితముగా తమ అధికారమును వుపయోగించుట అసంభవము. ప్రజలకు ముఖ్యముగా కావలసిన వాటినన్నిటిని కాపాడుటకు పోలీసువారే బాధ్యులు. ఇటువంటి సమయములలో పోలీసువారు తక్షణమే పనిచేయకపోతే తుంటరులు పోలీసువారి నందరినికూడా చంపేస్తారు. పోలీసువారు నిష్కారణంగా ప్రజలను బాధించారని కొందరంటున్నారు. ఇటువంటి వార్తలకు ప్రబలమైన ఆధారములుంటేనేగాని సత్యములు వాటినినమ్మగూడదు. నిజంగా యెక్కడనైనా పోలీసువారున్ను, సైనికులున్ను తమ అధికారమును దుర్వినియోగము చేసినట్లు ప్రజలు రుజువు చేయగలిగినయెడల రాష్ట్రీయ దొరతనమువారున్ను సైనికాధికారులున్ను వారిమీద తగినచర్యలను జరుపుతారు. పోలీసువారు ధైర్యంతో సుస్థిరంగా పనిచేస్తూవుండడం వల్లనే యింతత్వరలో దేశమందంతటా శాంతి యేర్పడుతున్నది. ఈ సమయంలో పోలీసువారే ప్రజలకందరికికూడా రక్షకులుగా వున్నారు. ప్రజలు వారిమీద నిరాధారములైన నిందలను మోపితే కృతఘ్నులవుతారు. ఈ అల్లరులను చేసినవారిపట్ల బాధ్యతగలవారు సానుభూతిని చూపుట గొప్ప అన్యాయమే.

అల్లరులకు బాధ్యులు

ప్రశ్న:—ఈ అల్లరులకు బాధ్యులెవరు?

సమాధానము: "బొంబాయిలో భారత కాంగ్రెసు సంఘసభలో సత్యాగ్రహ తీర్మానం ఆమోదించబడుట దేశమందంతటా అల్లరులు జరుగుటకు కారణముకాదు" అని చాలామంది అంటున్నారు. ఇటుపైనికూడా యీలాగంటూనేవుంటారు. ఆ తీర్మానమును శ్రద్ధగా నడివినయెడల యీ అల్లరులకు కాంగ్రెసువారు బాధ్యులుకారని యెవరున్ను అనజాలరు కాంగ్రెసు నాయకులు చేసిన వుపన్యాసాలను బట్టికూడా యిటువంటి అల్లరులు జరుగుతాయని వారికి తెలిసేవుండన్నీ, వారు వీటి కంగీకరించారనిన్ని వప్పుకోక తప్పదు. వీటిని గురించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం వారు చేసిన సూచనలను మదరాసు గవర్నమెంటువారిదివరకే ప్రకటించారు. ఆంధ్ర కాంగ్రెసు సంఘంవారు భారత కాంగ్రెస్ సంఘంవారి ఆమోదముతోనే ఈ బులిటనులను ప్రకటించారని వూహించవలసి వున్నప్పటికిన్నీ ఆలాను వూహించుట కాధారములు లేవని కొందరంటున్నారు. ఈతీర్మానం ఆమోదించబడడం వల్ల దేశంలో ఈలాటి అల్లరులు జరుగుతాయని కాంగ్రెసు నాయకులు వూహించనే లేదనుట విశ్వసనీయముకాదు. యీ అల్లరులు ముందుగా నిర్ణయించబడినవే. వాటి నెవరు నిర్ణయించారన్న విషయమును నే నిప్పుడు నిర్ధారణగా చెప్పుటకు సంసిద్ధుడనుగా వుండలేదు. దీనిని గురించి మన మింకా హెచ్చుగా తెలుసుకోవలెను. చాలాచోట్ల ముఖ్యంగా బీహారులో కాంగ్రెసు నాయకులు దౌర్జన్యం చేయవలసిందని ప్రజలను బహిరంగంగానే ప్రోత్సాహపరిచారు. బొంబాయిలో తీర్మానం ఆమోదించబడిన వెంటనే మరి పెక్కుస్థలములలో కాంగ్రెసు నాయకులు రహస్యంగా కుట్రలను పన్నడం ప్రారంభించారు. గనుక యిప్పటివరకు ఇండియా దొరతనమువారికి తెలిసిన అన్ని విషయములను బట్టిన్నీ యీ అల్లరులకు కాంగ్రెసువారు బాధ్యులుకారని యిండియా దొరతనమువారు చెప్పజాలరు.

సవరణలు

హోంమెంబరు ఉపన్యసించి నప్పుడు ప్రత్యేకస్థానములు నిండియుండెను. ఉపన్యాసాంతమున సభాసదులు పెద్దగా హర్షధ్వనులు గావించిరి.

సభ్యులు 11 సవరణలకు నోటీసిచ్చియుండిరి. వీనిలో 8 ప్రతిపాదింపబడెను.

ప్రభుత్వప్రతిపాదనమునకు ప్రత్యామ్నాయంగా ఏపార్టీకిని జెందని ఎమ్. ఏ. కాజీమ్‌గారొక ప్రతిపాదనము గావించిరి. అది యిట్లున్నది:—

మిత్రమండలి దేశములలో కాంగ్రెసుకు అప్రఖ్యాతి కలిగింపవలెనను ఉద్దేశ్యముతో కాంగ్రెసు ప్రభుత్వమువారి ఆస్తిని నాశము చేయు కార్యక్రమ మవలంబించుచుండెననియు, అహింసావిధానమును వదలి హింసామార్గము నవలంబించెననియు ప్రచారము జరుగుచుండుటచేత భారతదేశంలో ప్రస్తుత దుస్థితి యేర్పడినది కనుక రాజీజరుగుట అసంభవమని తోచినను, కాంగ్రెస్ నాయకుల అభిప్రాయములేమో కనుగొని, ఈ ఆరోపణలను నిరాకరించుటకును, తమ స్థితిని స్పష్టపరుచుటకును, దౌర్జన్య కార్యక్రమమును అహింసామార్గమునకు మార్చుటకును కాంగ్రెస్ నాయకులకు అవకాశ మొసంగి, బ్రిటిషుప్రభుత్వమువారి ఉద్దేశ్యముల విషయమై ప్రజలకు విశ్వాసము కలిగించుటకుగాను ఉదారమగు చర్యలు గైకొని, పరస్పరవిశ్వాసమును నమ్మకమును కలిగించుటవసరము.

డుమేసియాగారి సవరణ

ప్రభుత్వమువారి ప్రతిపాదనమునకు ప్రత్యామ్నాయంగా ఎన్. ఎమ్. డుమేసియాగారు ఈ క్రింది ప్రతిపాదన గావించిరి:—ప్రజలు చేసిన అక్రమములను, అల్లరులను సభవారు ఖండించుచున్నారు. ప్రజల దౌర్జన్యమును, కాంగ్రెస్‌వారు ప్రారంభించిన 'శాసనోల్లంఘనమును' అణచివేసి, దేశములో శాంతి నెలకొల్పుటకు ప్రభుత్వమువారు గైకొన్నచర్యలను సభవారు ఆమోదించుచున్నారు. శాసనోల్లంఘనము ఆగి, దేశములో శాంతిభద్రత లేర్పడువరకు ప్రజల ధనప్రాణములను రక్షించుటకుగైకొనుచున్న చర్యలను సడలింపరాదు.

భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యము

ప్రభుత్వప్రతిపాదనమునకు ప్రత్యామ్నాయంగా సర్దార్ శాంతసింగుగారీక్రింది ప్రతిపాదనము గావించిరి:—

1942 సం॥ నవంబరు 1 తేదీ నుండియు భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసంగునట్లు ప్రకటింపవలెను. కాంగ్రెసుపైనను, కాంగ్రెసుకు తోడ్పడుచున్న సంస్థలపైనను విధించిన నిషేధములను వెంటనే తొలగింపవలెను. ఆగస్టు 8 తేదీ లగాయతు డిటెయిను చేయబడినట్టి లేక శిక్షింపబడినట్టి గాంధిమహాత్ముడు మున్నగు కాంగ్రెస్ నాయకుల నందరిని వెంటనే విడుదలచేయవలెను. జరిమానాలను ముజరాయిస్తవలెను. కేంద్ర రాష్ట్రీయశాసనసభను రద్దుచేసి సాధ్యమైనంత త్వరలో క్రొత్త ఎన్నికలు జరుపవలెను. కేంద్రమున తాత్కాలిక జాతీయప్రభుత్వము నేర్పరుపవలెనని కాంగ్రెసుకును, ముస్లింలీగుకును ఆహ్వానములు పంపవలెను. ఈ రెండు సంస్థలు ప్రభుత్వము నేర్పరుచుటకు నిరాకరించుచో, యిందుకై ఒక్క కాంగ్రెసునే ఆహ్వానింపవలెను. కాంగ్రెసువారు ఆహ్వానము నిరాకరించుచో ఎన్నికలు జరుగువరకు ప్రభుత్వము నొకదాని నేర్పరుపవలెనని లీగును కోరవలెను.

సర్ హెన్రీ రిచర్డ్సన్

ఈ సవరణల ప్రతిపాదనము జరిగిన తరువాత బరోపియ గ్రూపు నాయకుడగు సర్ హెన్రీరిచర్డ్సన్ గారు ఈ క్రింది విధముగా నుపన్యసించిరి:—

మనము విచారించు ప్రతిసూచన భారతదేశము యొక్క యుద్ధప్రయత్నమునకు తోడ్పడునదిగా నుండవలెను. ఈ కారణముచేత కాంగ్రెసువారి ఉద్యమమును నేను తీవ్రముగా ఖండించుచున్నాను. గొప్ప రాజకీయపార్టీలవారికి ఒడంబడిక కుదురనప్పుడు, యుద్ధసమయములో వెంటనే అధికారమును ప్రజలహస్తగతము చేయుచో మహానర్థము, అరాజకము గూడ జరుగవచ్చును గనుక జాతీయప్రభుత్వము నేర్పరుచునూ చనగూడ నాకెంతో మాత్రము యిష్టములేదు. అక్రమముల నడచుటకు ప్రభుత్వోద్యోగులు గైకొన్న చర్యలను విచారించుటకుగూడ నేను పూర్తిగా ప్రతికూలుడను. ఈ సభవారును, దేశమునందలి బాధ్యులనువారును, తమకు అండగా నుండిరని ప్రభుత్వోద్యోగులకు నమ్మకమేర్పడుట అత్యవసరము.

రాజ్యాంగసమస్య

ఈ దేశమునకు స్వాతంత్ర్య మొసంగెదమని బ్రిటిషు ప్రభుత్వమువారు వాగ్దానము గావించియుండిరి. సాధ్యమైనంత త్వరలో ఈ వాగ్దానమును బ్రతికెను చెల్లించునటు చేయుటకు బరోపియసంఘము సర్వవిధముల తోడ్పడును. జాతీయప్రభుత్వము దేశములో అన్ని పార్టీల, అన్నివర్ణముల తోడ్పాటు పొందినదిగా నుండవలెను. జాతీయప్రభుత్వమేర్పడిన తరువాత రాజకీయ వివాదములు తాత్కాలికముగా సమసిపోవలెను. ఒక పార్టీవారు, ఒక గ్రూపువారుకోరు కోర్కెలను జాతీయప్రభుత్వము పరిగణింపరాదు. ఈ ప్రభుత్వములో సెవ్వరుండవలెను, ఈ ప్రభుత్వమువారి అధికారము లేవియను విషయమాలో చింపగడంగుచో, యుద్ధానంతరము ప్రజాప్రతినిధి పరిషత్తు చేయదగిన కార్యములను చేయుచున్నట్లు మనము కనుగొనగలము. ఈ పనిచేయుట దుస్సాధ్యముకాదు కాని యిందుకు చాలకాలము పట్టును. ఇందుకు చాలకాలము రాయబారములు జరుగవలెను.

సర్ యామిన్ ఖాను

కాజీమ్‌గారి సవరణవిషయమై ప్రస్తావించి సర్ యామిన్ ఖాన్ నిట్లు చెప్పెను.

కాంగ్రెసువారు కానిచో యిటీవల జరిగిన అల్లరుల కెవ్వరు కారకులు? హిందువులు మాత్రమే అల్లరులు చేయుటచేత హిందూ సభవారు కారకులా? గాంధి మున్నగు నాయకుల అరెస్టుజరిగిన తరువాత అల్లరులుజరుగుటచేత, కాంగ్రెసువారు, కాంగ్రెసు అభిమానులు ఈ అల్లరులు చేసిరని ఊహింపవలసియున్నది.

ప్రభుత్వమువారి అసంసిద్ధత

అల్లరులనడచుటకు ప్రభుత్వము, ముఖ్యముగా సి. ఐ. డి. వారు సిద్ధముగా లేకపోవుట శోచనీయము. ఆయత్నము గాను, ఇచ్ఛాపూర్వకముగాను అల్లరులు జరుగుటచేత ముందుగాయేర్పాటు చేసుకొనియే ప్రజలు అల్లరులు చేసిరని స్పష్టమగుచున్నది. అల్లరులు చేసినవారిని పట్టివేయుటకు ప్రభుత్వమువారు ముందుగానే యెందుకు చర్యగైకొనలేదో నాకు బోధపడుటలేదు. అసమర్థులగు అధికారులను నియమించుటయు, అనామకులగు కార్యనిర్వాహకసభ్యులను కలిగియుండుటయు ప్రభుత్వమువారి తప్పే. నిజస్థితిని కాంగ్రెసువారు గుర్తింపనిచో ప్రభుత్వమువారు లీగుపై నాధారపడి యుండవచ్చును. దేశములో భద్రత నేర్పరుప చేతగానివారికి మన ప్రాణములను, మన ఆస్తులను మన మెట్లు ఒప్పజెప్పగలము?

హోంమెంబరు అజ్ఞానము

దేశస్థితిగతుల విషయమై యేమియు తెలియకపోవుటవల్ల హోంమెంబరు యిట్టి ఉపన్యాసము గావించెనని ఎం. ఎస్. జోషీగారనిరి. బొంబాయి అ. భా. కాం. కమిటీ తీర్మానమునకు పూర్వము జరిగిన విషయములను జోషీగారు వివరించి దేశములో సెవ్వరును వాజీలకుగాని, జపానీయులకుగాని అనుకూలురుగా లేరనిచెప్పిరి. దేశమునందలి విభేదములను ఆశ్రయముగా చేసుకొని ప్రభుత్వమువారు ప్రస్తుత ప్రతిష్టంభనము కలుగజేసిరి. జపాను యుద్ధములోనికి దిగినతరువాతనే సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌గారిని కొన్నిసూచనలతో భారతదేశము పంపిరి, అని జోషీగారనిరి.

జోషీగారి ఉపన్యాసము పూర్తికాకమునుపే సభ సమాప్తమయ్యెను. (అ. ప్రె.)

టోబ్రూకుపై బ్రిటిష్ సైనికదాడి

(11)

500 పెద్ద బాంబులు వేయబడెను

ఆకాశగోడుగులతో బ్రిటిష్ సైనికులు దిగుట

కెయిరో, సెప్టెంబరు 15:—

సెప్టెంబరు 13 వ తేది రాత్రి బ్రిటిషు నౌకా సైనికదళములు నావలమీద విమానముల తోడ్పాటుతో టోబ్రూకు విమానదండెత్తెను. శత్రువునకు చాలా నష్టము కలుగజేసిన పిమ్మటనే మనసేనలు తిరిగి వెనుకకు వచ్చెను. టోబ్రూకువద్ద మన విమానములకున్నూ, శత్రువిమానములకున్నూ పోరాటము జరిగెను. శత్రువుల బాంబు విమానములలోని బాంబులపరకును ఆశత్రు బాంబువిమానాలు క్రిందకు పడవేసి బరువు తగ్గించుకొని వేగంగా పారిపోవలసివచ్చెను.

యుద్ధరంగమువద్ద మాత్రము ఒక్క శత్రు విమానం పడగొట్టబడెను.

టోబ్రూకువీధి మిత్రమండలి విమానములు ఆదివారంరాత్రి 500 పెద్దసైజు బాంబులను వేసెనని రోమురేడియోలో నేడు చెప్పబడెను.

టోబ్రూకులోని సైనికాధికారులకార్యాలయములను ధ్వంసం చేయవలెననే సంకల్పంతోనే టోబ్రూకుపై బ్రిటిష్ సైనికదాడి జరుపబడెను. అచటిరేవులో నున్న నావలను, కోటీలను గిడ్డంగులను నాశనము చేయుటయే యీ టోబ్రూకుదాడిప్రయోజనమై యున్నది.

ఆకాశగోడుగులతో సైనికులు దిగుట

లండను, సెప్టెంబరు 15:—

టోబ్రూకుపై బ్రిటిషు సైనికదాడి జరిగినప్పుడు బ్రిటిష్ సైనికులు ఆకాశగోడుగులతో దిగెనని అక్షరాజ్యాల రేడియోలో చెప్పబడెను. కాని లండనులోని అధికారులు యీవిషయమును ధ్రువపరచలేదు.

మరి రెండు జిల్లా బోర్డుల రద్దు

మదరాసు, సెప్టెంబరు 15:—

చిత్తూరు చెంగల్పటు జిల్లాబోర్డులు 7 వ తేదీన కాంగ్రెసు చర్య బలపరచుచు బ్రిటిషు ఇండియా రక్షణకు యుద్ధకార్య నిర్వహణకు విరుద్ధంగా ప్రవర్తించినందున, సదరు బోర్డులు యికముందు పనిచేయరాదని ప్రభుత్వంవారు నిశ్చయించి, వాటిని ఆరు నెలలవరకు రద్దుచేసి కలెక్టరులను ప్రత్యేకోద్యోగులుగ నియమించిరి.

ఏ. ఎస్. కె. అయ్యంగారు కేసు వాయిదా

మదరాసు, సెప్టెంబరు 15:—

ఆక్షేపణీయమైన ప్రసంగ మొసగిన నేరమునకై దేశరక్షణ నిబంధన 38 (ద) క్రింద ఛార్జీ చేయబడిన శ్రీ ఏ. ఎస్. కే. అయ్యంగారు కేసు నేడు ప్రధానరాజధాని మేజస్ట్రేటుగారికోర్టులో విచారణ జరిగి సెప్టెంబరు 22 వ తేదీకి వాయిదా వేయబడెను. శ్రీ అయ్యంగారు ఒక స్టేటుమెంటు దాఖలు చేసిరి.

కావలెను

నెలకు రు 100 లు మొదలు రు 300 లు వరకు సంపాదించుకోదలచిన స్త్రీలకు పురుషులకు మంచి సమయం. పెట్టుబడిలేదు. స్వగ్రామములోనే తీరికసమయంలో పనిచేయవచ్చు. పూర్తి వివరాలకోసం వ్రాసి తెలిసికొండి. 2 (2-85)

లండన్ కమర్షియల్ కంపెనీ,

పో. బా. 165 (A. D. M) లాహోరు (ఇండియా.)

LONDON COMMERCIAL CO.,

Post Box No. 165 (A. D. M.) Lahore. (India)

FINE OPPORTUNITIES OCCUR IN THE ROYAL INDIAN NAVY, THE INDIAN ARMY AND THE INDIAN AIR FORCE FOR

CLERKS & STOREMEN

Minimum pay all grades Rs. 60 p.m. rising in certain cases to Rs. 300 p.m. plus free Food, Clothing and Accommodation, where admissible. Generous expatriation allowance for overseas service.
Rapid promotion possible for efficient men with considerable increases in pay.

INITIAL TERMS OF SERVICE

Duration of War and up to 12 months thereafter subject to proviso that individual's services are so long required.
All candidates must be prepared to serve Overseas if required to do so.

QUALIFICATIONS

Age 17½ to 41 years - Physically fit.
Matriculates or men up to Matriculate standard.
Able to read English and write it legibly.
Previous office experience and ability to use a typewriter desirable.

APPLY TO THE NEAREST TECHNICAL RECRUITING OFFICE

AHMEDABAD—Lal Darwaza, Mirzapur Road.
AMBALA CANTT.—31, Alexander Road, Near Butchery.
BANGALORE—Cornwallis Barracks, Trinity Road.
BELGAUM—Old Telegraph Office, Bungalow No. 39.
BEZWADA—Congress Office Road, Governorpet.
BOMBAY—Esplanade Maidan (North), Dhobi Talao, Bombay No. 1.
CALCUTTA—3, May Road, Hastings.
CAMPBELLPORE—Opposite Supply Depot.
COIMBATORE—Trichy Road.
DELHI—No. 1, Lothian Road, Kashmere Gate.
HYDERABAD—Bungalow No. 12, Near Bhai Band Club.
JHELUM—Jada Road.
JULLUNDUR CANTT.—1, Cantonment.
KARACHI SADDAR—10/1, Fowler Lines.
LAHORE—22, Davis Road.
LUDHIANA—Sheepshank Road.
LUCKNOW—Eastern Area, Hazratganj.
MADRAS—Pudupet Lines, Pudupet, Mount Road, P.O.
NARAYANGANJ—Tan Bazar Road.
NAGPUR—Assembly Rest House.
PATNA—Exhibition Road.
PESHAWAR CANTT.—Jamrud Road.
POONA—Staunton Road.
QUETTA—C/o The Administrative Commandant.
RAWALPINDI—125, Market Road.
SARGODHA—No. 2, Civil Lines.
SIALKOT—Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachehry Road.
TRICHINOPOLY—Madura Road.
TRIVANDRUM—Railway Station Road.



దీనిని పారద్రోల యీ విధంగాయుండుము

సిరోలిన్ 'రోచ్'

దగ్గులను పడిసమును నిర్మూలించును.



ఎ.ఆర్.పి. లో మనకు ఆవశ్యమైన వస్తువులతో చేతి ఫ్లాష్‌లైటు ఒకటిని ఆధారముగ నుంచుకొనవలయునను విషయమునకు తెలిసినదేను. అది చీకటిలో మరిగియుండు ఆపదలకు మంచిరక్షణ. అది చాలా ఆపదలనుంచి రక్షించును. ఒక క్షేమమైన ఆలోచన. ఇప్పుడే ప్రారంభింపుము. తక్షణమే ఒక ఎవరెడి బల్బును అమర్చుకొనుడి.

ఎల్లప్పుడును అవసరమునకుగాను ఒక జత ఎవరెడి చేతి బాటరీలను తయారుగా నుంచుకొనుడు.

Buy DEFENCE SAVINGS CERTIFICATES

EVEREADY TRADE-MARK FLASHLIGHTS, BATTERIES & BULBS

అవిదీర్ఘకాలము పని నిచ్చును

Printed & Published by S. Sanche Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.